RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 74, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 16 - జూన్ - 2026 , వెల రూ.5/-



దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు..

## కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

- కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు
- కష్టపడే నాయకుడని ప్రశంసలు
- బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు
- అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు

# మెట్రో ఫేజ్–2ను అడ్డుకుంది ఆ ముగ్గురే

### కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదు

- ★ మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయి
- ★ మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు
- ★ సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చాం




హైదరాబాద్: మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి మిగతా 2 లో



### అధికారులపై సీఎం రేవంత్ ఫైర్..

## అవసరమైతే నేనూ రోడ్లపైకి వస్తా!

- వర్షాలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష
- అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం
- అవసరమైతే తానూ రోడ్లపైకి వస్తానని వెల్లడి
- నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2లో

## హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

### మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

సీఎం రేవంత్ రెడ్డి

- కిషన్‌రెడ్డి, అశ్విని వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:ఐఆర్ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:ఎన్‌ఓసీ ఇస్తే చాలన్న సీఎం
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు:బీజేపీ,



### బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు

హైదరాబాద్ : హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి.కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన మిగతా 2 లో

### 33 ఏళ్లలో తొలిసారి..

## స్లొవేకియా గడ్డపై భారత ప్రధాని

- 1993 తర్వాత తొలిసారి స్లోవేకియాలో భారత ప్రధాని పర్యటన
- భారత్–స్లోవేకియా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం
- స్లోవేకియా అధ్యక్షుడు, ప్రధానమంత్రితో మోదీ కీలక చర్చలు
- రక్షణ, ఏఐ, ఆటోమొబైల్ రంగాలపై ప్రధానంగా దృష్టి
- పర్యటన అనంతరం ఫ్రాన్స్‌లో జరిగే జీ7 సదస్సుకు హాజరు



ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఐరోపా పర్యటనలో భాగంగా ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. 33 ఏళ్లలో తొలిసారిగా ఒక భారత ప్రధాని స్లోవేకియాలో అడుగుపెట్టారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆదివారం ఆయన స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావా చేరుకున్నారు. స్లోవేకియాకు మిగతా 2 లో

### యూపీలో 'ఇండియా' కూటమిలో

## ఎంఐఎం చిచ్చు.. భిన్నస్వరాలు



ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా విపక్షాలు వ్యూహరచన చేస్తున్న తరుణంలో, 'ఇండియా' కూటమిలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకునే అంశంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ),

మిగతా 2 లో

### అమరావతిలో సింగపూర్ వర్సిటీ...

## విద్యారంగంలో ముందడుగు

### ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చే దిశగా సీఎం చంద్రబాబు..

- ★ గూగుల్, ఎన్‌యూఎస్‌తో కీలక భేటీలు
- ★ గూగుల్ క్లౌడ్, సింగపూర్ వర్సిటీ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ
- ★ ఏపీని ఏఐ, డేటా హబ్‌గా మార్చేందుకు గూగుల్ తో కీలక చర్చలు




అమరావతి: సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు వివిధ సంస్థలతో వరుస భేటీలు నిర్వహిస్తూ బిజీగా ఉన్నారు. ఏపీని టెక్నాలజీ, విద్యారంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గూగుల్ క్లౌడ్, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా మిగతా 2 లో



### రాష్ట్రంలో యూఎన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

## ఏర్పాటుకు ప్రతిపాదన

### తీరప్రాంత నగరాల రక్షణ, మురికివాడల అభివృద్ధిపై చర్చ

- తీరప్రాంత నగరాల రక్షణకు 'రైజప్'.. యూఎన్ హాబిటాట్‌కు సీఎం చంద్రబాబు ప్రతిపాదన
- సింగపూర్‌లో యూఎన్ హాబిటాట్ డైరెక్టర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- సీఎం ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన యూఎన్ ప్రతినిధులు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తో ఆయన సమావేశమై మిగతా 2 లో

## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక డిప్యూటీ సీఎం భట్టి

- హైదరాబాద్ సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిదర్శనమన్న భట్టి విక్రమార్క
- మ్యూజియం 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, డిప్యూటీ సీఎం





### విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపు

- 'కాక్రోచ్ జనతా పార్టీ'పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు.. సుమతీ శతకంతో పోలిక!
- ఢిల్లీలో జనసేన పార్టీ సమావేశం
- కాక్రోచ్ జనతా పార్టీపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

## సింగపూర్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు

- ★ రాష్ట్ర అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం కావాలి: సీఎం చంద్రబాబు
- ★ భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో భేటీ
- ★ ఏపీ అభివృద్ధిలో సింగపూర్‌ను కీలక భాగస్వామిని చేయాలన్న చంద్రబాబు
- ★ ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ సెమీకండక్టర్ల రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచన
- ★ ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్న సీఎం



అమరావతి: ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని, ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి మిగతా 2 లో

### పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

## అమెరికా–ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ



ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని మిగతా 2 లో

### మోదీ పర్యటనకు 'ధురంధర్' టచ్..
# మేక్రాన్ ఆసక్తికర పోస్ట్

ఢిల్లీ: భారత్-ఫ్రాన్స్ సంబంధాలకు బాలీవుడ్ టచ్ ఇచ్చారు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆయన షేర్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ చిత్రం 'ధురంధర్'లోని ప్రముఖ 'అరీ అరీ' పాటను బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే చేస్తూ మోదీ పర్యటనలోని ముఖ్య ఘట్టాలను ఆ వీడియోలో పొందుపరిచారు. సుమారు 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోను 'ఎక్స్', ఇన్‌స్టాగ్రామ్‌లో మేక్రాన్ పోస్టు చేశారు. మోదీ, మేక్రాన్ పరస్పరం కరచాలనం చేసుకోవడం, ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడం నుంచి వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో మోదీ పాల్గొన్న కార్యక్రమాలు, ఇరు దేశాల మధ్య సాంకేతిక, ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తాయి. భారతీయ పాప్ కల్చర్‌ను తన సోషల్ మీడియా పోస్టుల్లో ఉపయోగించడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా భారత్ పర్యటన ముగిసిన తర్వాత 'ధురంధర్'కు సంబంధించిన సంగీతంతో కూడిన వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో భారతీయ నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది.

### దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉంది..
# కానీ.. మంత్రి నిర్మలా సీతారామన్

ఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్థలను, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. "పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి" అని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు.

ఎల్ నినోపై హెచ్చరిక

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. "కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది ఏదైనా ప్రభావం ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం" అని నిర్మల వివరించారు. కోవిడ్-19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రపంచీకరణను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు.

### విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలని
# పార్టీ శ్రేణులకు పిలుపు

అమరావతి: దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఢిల్లీలో జనసేన పార్టీ నిర్వహించిన 'సేన ప్రస్థానం-జాతీయ సమైక్యత కోసం' సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న శక్తులను తక్కువ అంచనా వేయకూడదని, అవి బలమైన ప్రభావాన్ని చూపగలవని సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. దేశంలో అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ యువత సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన ఉద్యమమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఈ పేరుతో పలుచోట్ల నిరసనలు కూడా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "సుమతీ శతకంలో చెప్పినట్లు బలమైన సర్పం కూడా చలిచీమల చేతిలో చిక్కి చనిపోతుంది. ఈ మధ్య కాలంలో పుట్టుకొచ్చిన కాక్రోచ్ పార్టీని చూడగానే నాకు సుమతీ శతకం గుర్తొచ్చింది" అని అన్నారు. దేశ సమగ్రతకు భంగం కలిగించే శక్తులు సిద్ధంగా ఉన్నాయని, అటువంటి విభజనవాద ఆలోచనల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఢిల్లీలో సమావేశమయ్యామని పవన్ తెలిపారు. కోట్ల మంది కలిస్తే మంచి లేదా చెడు ఏదైనా బలమైన ప్రభావాన్ని చూపించగలరని పేర్కొన్నారు. విభజనవాదాన్ని సృష్టిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మనం అందులో భాగస్వాములం కాకుండా, ఐక్యంగా ఎదురొడ్డి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక

హైదరాబాద్ : హైదరాబాద్ నగర స్ఫూర్తికి, సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిలువెత్తు నిదర్శనమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మ్యూజియం 75వ వార్షికోత్సవం, సాలార్‌జంగ్-III, 137వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విభిన్న సంస్కృతులు, విశ్వాసాలకు నిలయంగా ఉన్న ఈ మ్యూజియం అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. సాలార్‌జంగ్ మ్యూజియం వివిధ సంస్కృతుల మధ్య సామరస్యానికి ప్రతీక అని, ఇది ఒక అపురూపమైన జాతీయ సంపద అని అభివర్ణించారు. జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజుల పాటు నిర్వహించే ప్లాటినం జూబ్లీ వేడుకల ద్వారా మ్యూజియం విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా మరింత చాటిచెప్పేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సాలార్‌జంగ్-IIIగా ప్రసిద్ధి చెందిన మీర్ యూసుఫ్ అలీ ఖాన్ ఒక్కరే సేకరించిన అరుదైన కళాఖండాలతో ఈ మ్యూజియం ఏర్పాటైంది. 1951లో మూసీ నది ఒడ్డున ప్రారంభమైన ఈ మ్యూజియం, నేడు దేశంలోని అతిపెద్ద మ్యూజియంలలో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా గుర్తించింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు..
# కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

ఢిల్లీ: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### ఇరాన్ నిధులపై ట్రంప్ మెలిక..
# రూ.లక్ష కోట్ల నిధులపై వీడని ప్రతిష్టంభన

ఢిల్లీ: పశ్చిమ ఆసియాలో మూడు నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రక శాంతి ఒప్పందం కుదిరింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు ఫలించి, ఇరు దేశాలు ఈ ఒప్పందానికి అంగీకరించాయి. ఈ నెల 19న స్విట్జర్లాండ్‌లో ఇరు దేశాల ప్రతినిధులు ఈ శాంతి పత్రాలపై అధికారికంగా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందం ఖరారైన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. హర్మూజ్ జలసంధిపై ఉన్న నౌకాదళ ఆంక్షలను తక్షణమే ఎత్తివేస్తున్నట్లు 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడించారు. "ఇరాన్‌తో ఒప్పందం పూర్తయింది. ప్రపంచ దేశాల నౌకలు.. మీ ఇంజన్లు స్టార్ట్ చేయండి" అంటూ చమురు సరఫరాను పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం, లెబనాన్‌తో సహా అన్ని సరిహద్దుల్లో తక్షణ కాల్పుల విరమణ అమలులోకి వస్తుంది. అయితే, ఈ ఒప్పందం పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు ఇరాన్‌కు చెందిన నిధుల విడుదల అంశం కీలకంగా మారింది. అమెరికా ఆంక్షల కారణంగా వివిధ దేశాల్లో నిలిచిపోయిన 12 బిలియన్ డాలర్ల (సుమారు రూ. లక్ష కోట్లు) నిధులను చర్చలకు ముందే విడుదల చేయాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను ట్రంప్ తోసిపుచ్చారు. ఒప్పందంలోని నిబంధనలను ఇరాన్ అమలు చేసిన తర్వాతే, పనితీరు ఆధారంగా విడతల వారీగా మానవతా దృక్పథంతో నిధులను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. అణు ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ శాంతి ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. స్విట్జర్లాండ్‌లో జరిగే ఈ సమావేశం పశ్చిమాసియాలో శాంతి స్థాపన దిశగా కీలక ముందడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమరావతిలో సింగపూర్ వర్సిటీ... విద్యారంగంలో ముందడుగు

ఉన్నత స్థాయి ప్రతినిధులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

**ఏపీలో ఏఐ, డిజిటల్ విప్లవం... గూగుల్‌తో భాగస్వామ్యం**

ముందుగా గూగుల్ క్లౌడ్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా అభివృద్ధి చేసే అంశంపై ఇరువురు ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఏఐ టెక్నాలజీని వినియోగించుకోవడంలో సహకరించాలని చంద్రబాబు గూగుల్ క్లౌడ్‌ను కోరారు. గతంలో తాను ప్రవేశపెట్టిన రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) వ్యవస్థను ఆధునిక క్లౌడ్ టెక్నాలజీలతో మరింత శక్తివంతం చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో గూగుల్ సహకారంతో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగంలో సాధించిన విజయాలను వివరిస్తూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సంజీవని' ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని గూగుల్‌ను ఆహ్వానించారు.

**అమరావతిలో సింగపూర్ వర్సిటీ... విద్యారంగంలో ముందడుగు**

అనంతరం, సింగపూర్ జాతీయ విశ్వవిద్యాలయం (ఎన్‌యూఎస్) ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్‌తో, ఆయన బృందంతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిని ప్రపంచ స్థాయి విద్యా కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా అమరావతిలో ఎన్‌యూఎస్ అంతర్జాతీయ బ్రాంచ్ లేదా శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు రాజధాని ప్రాంతంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని గుర్తుచేశారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీలో ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సాంకేతిక, పరిశోధన సహకారాన్ని అందించాలని ఎన్‌యూఎస్‌ను కోరారు. అలాగే, గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించేలా సరికొత్త విధానాల రూపకల్పనలో ఎన్‌యూఎస్‌కు చెందిన పాలసీ ఇనిస్టిట్యూట్ సహకారం తీసుకోవాలని ఆసక్తి కనబరిచారు. ఈ సందర్భంగా ఎన్‌యూఎస్ ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో అమరావతి మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో తమ భాగస్వామ్యాన్ని పలువురు ప్రొఫెసర్లు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనపై తమ బోర్డులో చర్చిస్తామని ఎన్‌యూఎస్ ప్రెసిడెంట్ టాన్ ఎంగ్ చేయ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశాలతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

మొదటి పేజి తరువాయి

ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్ంరో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలిన , అంతా మేమే భరిస్తా, కేవలం ఎన్ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతుల ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డు తగులుతున్నారని పేర్కొన్నారు.

### పశ్చిమాసియాలో శాంతికి మార్గం..
# అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. "ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

### అధికారులపై సీఎం రేవంత్ ఫైర్..
# అవసరమైతే నేనూ రోడ్లపైకి వస్తా!

హైదరాబాద్: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రకృతి విపత్తుల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఆయన ఆదేశించారు. జూన్ 1న నిర్వహించిన సమీక్షలో ముందస్తు సూచనలు జారీ చేసినప్పటికీ, జూన్ 9న కురిసిన వర్షం సమయంలో అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించారని, శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు కురిసే సమయంలో జీహెచ్ఎంసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ రోడ్లపైనే ఉండి విధులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. "అవసరమైతే నేనూ స్వయంగా క్షేత్రస్థాయిలోకి వస్తాను. ట్రాఫిక్ సమస్యలు లేదా వరదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని" ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, ఈ సమీక్షా సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

### రాష్ట్రంలో యూఎన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
# ఏర్పాటుకు ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ పట్టణాల సుస్థిర అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రతిపాదించారు. వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత నగరాలను కాపాడేందుకు ఉద్దేశించిన 'రైజప్' కార్యక్రమాన్ని ఏపీలో అమలు చేయాలని సీఎం సూచించారు. పట్టణాల్లో మురికివాడల అభివృద్ధికి పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాం (పీఎస్‌యూపీ), వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో అర్బన్ రాస్తా ఫ్రేమ్‌వర్క్‌ను సంయుక్తంగా అమలు చేయడంపై చర్చించారు. 2028 నాటికి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా ఒక టైమ్‌లైన్‌తో కూడిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకోవాలని చంద్రబాబు అన్నారు. మున్సిపల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వాల్యూ క్యాప్చర్ ఫైనాన్సింగ్ వంటి పద్ధతుల ద్వారా స్థానిక ఆదాయ వనరులను పెంచడం, అంతర్జాతీయ వాతావరణ నిధుల సమీకరణ వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనలపై యూఎన్ హాబిటాట్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఏపీతో సంపూర్ణ భాగస్వామ్యానికి వారు సుముఖత వ్యక్తం చేశారు.

## యూపీలో 'ఇండియా' కూటమిలో ఎంఐఎం చిచ్చు.. భిన్నస్వరాలు

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్‌ల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీని ఎదుర్కొనేందుకు ఐక్యంగా సాగాలని భావిస్తున్న ఈ కూటమిలో తాజా పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ఎంఐఎంతో పొత్తుపై ఎస్పీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు రామ్ గోపాల్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. బీజేపీని ఓడించేందుకు కృషి చేసే ఏ శక్తినైనా తాము స్వాగతిస్తామని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాత్రం దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకవైపు మతతత్వాన్ని వ్యతిరేకిస్తూనే, మరోవైపు అదే తరహా రాజకీయాలు చేసే వారితో చేతులు కలపడం సాధ్యంకాదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానమే తీసుకుంటుంది" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీని అధికారం నుంచి దూరం చేసేందుకు తాము 'ఇండియా' కూటమిలో చేరడానికి సిద్ధంగా ఉన్నామని అసదుద్దీన్ ఒవైసీ ఇప్పటికే ప్రకటించారు. అయితే, కూటమిలో తమకు సముచిత గౌరవం, సమాన హోదా కల్పించాలని ఆయన షరతు విధించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ-కాంగ్రెస్ కూటమి ఆశాజనక ఫలితాలను సాధించింది. అయితే, 2027 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఒంటరిగా బరిలోకి దిగితే బీజేపీ వ్యతిరేక ఓట్లు, ముఖ్యంగా ముస్లిం ఓటు బ్యాంకు చీలిపోయి అంతిమంగా బీజేపీకే లాభం చేకూరుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే క్రమంలో పటిష్ఠమైన ఐక్య కూటమిని నిర్మించడంలో విపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ భిన్నాభిప్రాయాలు నిదర్శనం.

## 33 ఏళ్లలో తొలిసారి.. స్లోవేకియా గడ్డపై భారత ప్రధాని

ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఐరోపా పర్యటనలో భాగంగా ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. 33 ఏళ్లలో తొలిసారిగా ఒక భారత ప్రధాని స్లోవేకియాలో అడుగుపెట్టారు. రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆదివారం ఆయన స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావా చేరుకున్నారు. స్లోవేకియాకు 1993లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే మొదటిసారి. బ్రాటిస్లావా విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్లోవేకియా విదేశాంగ మంత్రి జురాజ్ బ్లానార్ సంప్రదాయబద్ధంగా 'బ్రెడ్ అండ్ సాల్ట్'తో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటన భారత్-స్లోవేకియా సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ 'ఎక్స్' వేదికగా ఆశాభావం వ్యక్తం చేశారు. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధాని రాబర్ట్ ఫికోలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరపడంతో పాటు, అక్కడి అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో కూడా సమావేశం కానున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , రక్షణ, ఆటోమొబైల్, క్లీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరించుకోవడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య 1.6 బిలియన్ యూరోల వాణిజ్యం ఉంది. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చల నేపథ్యంలో ఈయూ, నాటో సభ్యదేశమైన స్లోవేకియాతో బంధం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# పెట్టుబడులకు భారత్ స్వర్గధామం..

అమరావతి: ఏపీలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నేడు సింగపూర్‌లోని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని, ఇక్కడి కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని చంద్రబాబు కోరారు. భారతదేశానికి, సింగపూర్‌కు మధ్య ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను ఈ సందర్భంగా హై కమిషనర్ అంబులే ముఖ్యమంత్రికి వివరించారు. ఈ భేటీలో చంద్రబాబు మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్ఓ (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్) కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కూడా రాష్ట్రం అనుకూలంగా ఉందని వివరించారు. ఏపీలో 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారని, ప్రపంచ స్థాయి నాణ్యతతో హార్టికల్చర్ ఉత్పత్తులను పండిస్తున్నారని, వీటి ఎగుమతులకు మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగపూర్ టెక్నాలజీ రంగ అవసరాలు తీర్చగల నైపుణ్యం ఏపీ యువతకు ఉందని, రోబోటిక్స్, మెడికల్ డివైసెస్ రంగాల్లో సహకారం అందించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని చంద్రబాబు ప్రశంసించారు. పెట్టుబడులతోనే సంపద సృష్టి, ఉద్యోగ కల్పన సాధ్యమని, భారతదేశాన్ని నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని పనిచేస్తున్నారని కొనియాడారు. ఒకప్పుడు 'హిందూ గ్రోత్ రేట్' అంటూ 1-2 శాతం వృద్ధిని హేళన చేసేవారని, కానీ ఇప్పుడు ప్రధాని మోదీ విధానాలతో పరిస్థితి పూర్తిగా మారిందని అన్నారు. ఆయన చొరవతోనే కియా, ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని గుర్తుచేశారు. అనంతరం సింగపూర్‌లోని స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, హై కమిషనర్ శిల్పక్ అంబులే కూడా పాల్గొన్నారు. భారత్ ఇప్పుడు నిద్రపోతున్న దేశం కాదని, సంస్కరణలతో దూసుకుపోతున్న అతిపెద్ద ఆర్థిక శక్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానంతో తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని, భూ సమీకరణ ద్వారా అమరావతి వంటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు రాష్ట్రంలోని స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

### ఢిల్లీ మెడలు వంచుతామంటారు..
## ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు: పవన్ చురకలు

అమరావతి: జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం-జాతీయ సమగ్రత కోసం' అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, అధికారం కోసం తాను పార్టీ పెట్టలేదని, దేశ సమగ్రతను కాపాడటమే జనసేన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పన్నెండేళ్లలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని పవన్ గుర్తుచేశారు. కొన్ని పార్టీలు కేవలం తమ మనుగడ కోసం దేశ సమగ్రతను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు. దేశ స్ఫూర్తిని ప్రతి తరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుపై తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. తాను తెలంగాణ ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కాంగ్రెస్ పార్టీ ఏపీని విభజించిన తీరుపైనే ఆనాడు ఆవేదన వ్యక్తం చేశానని వివరించారు. విభజన జరిగిన తీరు రెండు రాష్ట్రాల మధ్య అసంతృప్తిని, అశాంతిని మిగిల్చిందని, ఆస్తుల పంపకాల వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పవన్ వ్యాఖ్యానించారు. "ఢిల్లీకి వచ్చి మెడలు వంచుతామని మాట్లాడే నాయకులు ఇక్కడికి రాగానే మౌనంగా ఉండిపోతారు" అని ఆయన అన్నారు.

## మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంది ఆ ముగ్గురే: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. "రూ.30వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్వినీ వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్‌అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా? కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## చొప్పకట్లపాలెం ప్రాథమిక పాఠశాలలో
# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

– పాల్గొన్న సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు



బోనకల్, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం పుస్తకాలు పంపిణీ చేశారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాల పునః ప్రారంభం అయింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి ఉచితంగా విద్యా కిట్ అందిస్తుందని, ప్రీ ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైందని ప్రధానోపాధ్యాయులు ముదిగొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున పేరెంట్స్ ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పాఠశాలలో బల్లలను రిపేర్ చేయించారు. పంచాయతీ సిబ్బంది పాఠశాల ప్రాంగణంలోనూ, వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ దుండేటి అనిత, సిపిఎం ఒకటవ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఏడునూతల నేతాజీ, కొండేటి ప్రవీణ్, కర్లపాటి బాలకృష్ణ, బోనకల్ సిపిఎం నాయకులు మచ్చా గురవయ్య, కోల నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ కొత్తపల్లి రమేష్, బోయన సుధాకర్, దరిశ రాము, వెల్డర్ మండెపుడి గోర్కి పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలల వివరాలను
# విద్యాశాఖ అధికారులు వెల్లడించాలి

– ఖమ్మం నగరంలో పుట్టగొడుగుల్లా ప్లే స్కూల్స్, ప్రీ స్కూల్స్ ఏర్పాటు

– అధిక ఫీజులు, అడ్మిషన్ ఫీజు,బుక్స్ యూనిఫామ్స్ పేరిట, విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పాఠశాల యాజమాన్యాలు– విద్యాశాఖ వెంటనే చర్యలు తీసుకోవాలి, అనుమతి లేని పాఠశాలను మూసివేయాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పుట్టగొడుగుల్లాగా ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు అయ్యాయని, కనీసం అనుమతులు లేకుండా ప్రారంభించి నడుపుతున్నా,విద్యాశాఖ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని వాటిపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రహీం ఆరోపించారు.

అధిక ఫీజులు, అడ్మిషన్ ఫీజు, యూనిఫామ్, బుక్స్ ల పేరిట ఫీజులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపార రంగంగా మార్చారని, ఆయన అన్నారు. కనీసం అనుమతులు లేకపోయినా కూడా పాఠశాలల ఏర్పాటు చేశారని, ఫైర్ సేఫ్టీ, అనుమతులు కాని, తరగతి గదుల వైశాల్యం, గాలి వెలుతురు లేని పాఠశాల గదులు,రెండు మూడు అంతస్తుల భవనాలు తీసుకొని యాజమాన్యాలు చిన్న పిల్లలకు ప్లే స్కూల్స్ ప్రీ స్కూల్స్ పాఠశాలలు నిర్వహిస్తూ, వాళ్లను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఆయన అన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ఖమ్మం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేని పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించవద్దని, పూర్తిస్థాయిలో వివరాలు కనుక్కొని అనుమతులు ఉన్నాయా లేవా, ఫైర్ సేఫ్టీ ఉన్నదా లేదా, పాఠశాలలో తగిన వాతావరణం, గాలి వెలుతురు, తగిన విధంగా తమ పిల్లలకు అనుకూలంగా ఉందా లేదా అనే విషయాలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకొని తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని, ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా, గుర్తింపు ఉన్న పాఠశాలలు ఏవి గుర్తింపు లేని పాఠశాలలు ఏవో జాబితాను ఖమ్మం జిల్లా విద్యార్థుల తల్లిదండ్రులకు బహిరంగపరచాలని, అదేవిధంగా అనుమతి లేని, ప్లే స్కూల్స్ ప్రీ స్కూల్స్,ను వెంటనే మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలోఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రహీం డిమాండ్ చేశారు.

# నైతికతతో కూడిన విద్యతోనే సమాజ పురోగతి

– విద్వాన్ లో ' విద్యార్థులు, నైతిక విలువలు పై సదస్సు

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఆధునిక సమాజం లో నైతిక విలువలు ఎంతో ప్రధానమైనవని, నైతిక విలువలతో కూడిన విద్యతోనే సమాజం పురోగమిస్తుందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లందు లోని విద్వాన్ విద్యాలయంలో సోమవారం ' విద్యార్థులు – నైతిక విలువలు ' అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు లేని విద్య నిరుపయోగమని అన్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం కాదని, వ్యక్తి యొక్క శీల నిర్మాణానికి, సమాజ పురోగతికి రాచబాట వేస్తుందని అన్నారు. విద్యార్థులు గురువులు, పెద్దలు, తల్లిదండ్రులపట్ల గౌరవం, భక్తిభావంతో మెలగాలని ఆయన సూచించారు.విద్యాలయంలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని అన్నారు. తల్లిదండ్రులు, సమాజం చేస్తున్న సేవలను విద్యార్థులు గుర్తించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్పు సహనం నశిస్తున్నాయని, చిన్న చిన్న వైఫల్యాలతో కుంగిపోతున్నారని పేర్కొన్నారు. మార్కులే ముఖ్యం అనే భావనతో ఒత్తిడి పెరుగుతోందని, ర్యాంకులు మార్కులచుట్టే విద్య కేంద్రీకృతం అయిందని, నైతికవిలువల తో కూడిన వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే విద్య అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజం లో డబ్బు, హోదా, విజయాన్ని మాత్రమే గౌరవించే సంస్కృతి పెరిగిందని అన్నారు. తల్లి తండ్రులు, గురువులు చిన్నతనంనుండే నీతి కథలు, దేశభక్తి, నైతిక విలువలను పిల్లలకు చక్కగా బోధించాలని తద్వారా బాధ్యతయుతమైన భావి భారత పౌరులుగా నేటి బాలలు తీర్చిదిద్దబడతారని సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ తొగరు శ్రీనివాసరావు, కరెస్పాండెంట్ మాధంశెట్టి వాసు విద్యార్థులకు నీటికథల పుస్తకాలు పంపిణి చేశారు.

# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

: తుంబూరు దయాకర్ రెడ్డి

– మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో 46 మందికి అందజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: "అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ.16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు.కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసాని స్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ఘనంగా
# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

: నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం తోపాటు జిల్లాలో పలు చోట్ల తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు జన్మదినోత్సవమును పురస్కరించుకొని నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి, రక్తదాన శిబిరం నిర్వహించరు. అనంతరం 300 మంది వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం పుణికిపుచ్చుకున్న మహానేతకు జన్మదినోత్సవ శుభాకాంక్షలతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురించి వివరించారు . జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 1961 జూన్ 15 న అఖిలాండ,మాణిక్యమ్మ పుణ్యదంపతులకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించారని,ఆయన హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసించి ఆయన అన్న మల్లు అనంతరాములు నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యులు మరణానంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి అంచలంచెలుగా జాతీయ స్థాయి నేతగా ఎదిగారని, ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ గా, పి సి సి కార్యనిర్వహక సభ్యులుగా, పి సి సి కార్యదర్శిగా పనిచేశారని, 2007 లో ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిదుల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనమండలి సభ్యులు ఎన్నికై అనంతరం 2009 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మధిర నియోజక వర్గంలో కంచుకోటను బద్దలుకొట్టి శాసనసభ సభ్యులు గా విజయం సాధించి తన నిరంతర ప్రజాసేవతో మధిర నియోజక వర్గాన్ని కాంగ్రెస్ ఖాతాలోకి మార్చడమే కాకుండా



వరుసగా నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా తిరుగులేని విజయం సాధించి రికార్డు సృష్టించిన మహానాయకుడని అన్నారు. ఆయన డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పని చేశారని, అనంతరం తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిపక్షనేత పనిచేశారని తెలిపారు . అనంతరం 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి ముండుటెండ్లను సైతం లెక్కచేయకుండా ఒక పక్క ఆరోగ్యం సహకరించకపోయినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 కిలోమీటర్లు పాదయాత్ర సాగించి చరిత్ర సృష్టించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. డిసెంబర్ నుండి తెలంగాణ రాష్ట్ర నాల్గవ ఉప ముఖ్యమంత్రి గా, ఆర్థిక, ప్రణాళిక,ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించి గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి రాష్ట్ర ఆర్థిక వనరులు సమకూర్చుతూ ,అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలగా చూస్తూ బడుగు,బలహీన, అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న కృషీవలురని అన్నారు. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆయనను ఆదరించి తిరుగులేని విజయాన్ని అందించిన మధిర నియోజకవర్గ, ఖమ్మం జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని, ఆయన సౌమ్యత, నిరాడంబరత, సంయమనం పాటిస్తూ రాజకీయాల్లో ఎంతటి ఆరోపణలు ఎదురైనా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ నిబద్ధతతో సమాధానం ఇవ్వడం ఆయన శైలి అని పదవి ఉన్నా లేక పోయిన నిరంతరం ప్రజల కోసం ఆలోచించే ఆయన వ్యక్తిత్వం ,ప్రస్తుత తరం యువ రాజకీయ నాయకులకు ఒక గొప్ప నిదర్శనం, స్ఫూర్తిదాయకం అని ఆయనకు మరొక్క సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మరెన్నో జన్మదినోత్సవాలు జరుపు కోవాలని ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సదా ఆదేవుని దీవెనలు ఉండాలని కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బి యచ్ రబ్బానీ, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు కిలారు అనిల్ కుమార్, పట్టాభి, కళ్ళెం వెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,యర్రం బాలగంగాధర్ తిలక్, బచ్చలికూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,యడవల్లి నాగరాజు,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,వేల్పుల మురలి,మూడుముంతల గంగరాజు యాదవ్, మిక్కిలినేని నరేందర్,బిక్షపతి రాథోడ్, కిలారు వెంకటరమణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, కొట్టే రాజశేఖర్, విప్లవ కుమార్,మద్దినేని రమేష్, క్రాంతి , బద్రీ, మొహమూద్,సంపటం నరసింహారావు, ఫరీద్ ఖాద్రి,యాసబోయిన శ్రీశైలం,దేవత్ దివ్య, దేవత్ శంకర్ నాయక్, జహీర్ భాయ్, పంది రాజు గౌడ్,భానోత్ వినోద ,చంద్రిక,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుకన్య, అరుణ,గంధం సీతామహాలక్ష్మి, నారాయణమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.




## జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద యోగా వాక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా సోమవారం ఉదయం యోగా వాక్ ను నిర్వహించిన ఖమ్మం నగరంలో గల ఆయుర్వేదిక్, హోమియో, యునాని, వైద్యశాలాల వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఉదయం ఏడు గంటలకు యోగా వాక్ నిర్వహించడం జరిగింది. ఉదయం వాక్ కి వచ్చే ప్రజలు, యోగా జిల్లా ఇన్ ఛార్జ్ డాక్టర్ కె. పద్మావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ యోగా వల్ల ఉపయోగాల గూర్చి తెలియజేశారు. ఎం లక్ష్మీనారాయణ, ఖమ్మం యోగా ధ్యాన సమాఖ్య డాక్టర్ వై ఉపేందర్, డాక్టర్ బి సుధాకర్, డాక్టర్ కనకలక్ష్మి, జి వీరయ్య, ఎల్ వజ్రమ్మ, పి సూర్యకళ, పి క్రాంతి, మూడు వైద్యశాలల యోగా శిక్షకులు, వివిధ యోగా కేంద్రాల వారు పాల్గొన్ని కార్యక్రమాని విజయవంతం చేసారు.

## న్యావనంది జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనశీ వంటప్రారంభం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ(ప్రతినిధి) జూన్ 15: సిరికొండ మండలం న్యాయనంది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సోమవారం మధ్యాహ్న భోజన వంట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పాఠశాలలో నూతనంగా నియమితులైన మధ్యాహ్న భోజన ఏజెన్సీ ఆధ్వర్యంలో ఈ వంట కార్యక్రమం మొదలైంది.గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఆప్క్ (ఊూఙాజ) చైర్మన్, మరియు వి.డి.సి (ఎణజ) సభ్యుల సమక్షంలో, వారి పూర్తి అనుమతితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడమే లక్ష్యంగా ఈ నూతన ఏజెన్సీ తమ సేవలను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వికలాంగులకి, వృద్ధులకు పులిహోర పంపిణీ చేశారు. బొందయ్య, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దోస్పాటి శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు,పసుపులేటి ఉపేందర్,చెరుకు రంగయ్య,లింగం వెంకన్న,లింగం శీను,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,కోడి రెక్కల వినోద్,పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కో కో ఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్,గండు జానయ్య,కైలాసపు గోపి,రాయపూడి రోహిత్,తోట వాసు,మన్నె నరేష్,కాసాని సందీప్,గోనెగుంట్ల కోటేశ్వరరావు,గంధం నాగరాజు,కొమ్మూరి నరేష్,అనంతు మనోజ్,ఎర్ర శివ,కాసాని సత్యనారాయణ, కడియాల నరేష్, సమ్మటి శివ గణేష్,మాజీ ఎంపీటీసీ మారుతి సైదులు, ఎస్ కే లాల్ పాషా,మహబూబ్ పాషా,బచ్చలకూరి నాగేశ్వరరావు,బచ్చలకూరి సందీప్,షేక్ సైదా,పెద్దపాక ముత్తయ్య,బాలబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

# వరదలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

: సిరికొండ ఎస్సై రామకృష్ణ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి)జూన్ 15:వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదలు సంభవించే పరిస్థితుల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సిరికొండ ఎస్సై రామకృష్ణ, గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వీడీసీ సభ్యులతో ఈరోజు గడ్కోల్ గ్రామంలో సమావేశమయ్యారు.గ్రామాల్లో గజ ఈతగాళ్లు ఎంతమంది ఉన్నారు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పించగలరో వివరాలు సేకరించారు. వరదలు వచ్చిన తర్వాత కాకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.వరదల సమయంలో వర్షాకాలంలో వరద ముప్పును ఎదుర్కోవడానికి మరియు ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడానికి వరదలకు ముందుఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, బ్యాంకు పుస్తకాలు మరియు ఇతర విలువైన పత్రాలను ప్లాస్టిక్ కవర్లలో పెట్టి భద్రపరుచుకోవాలి.ఒక బ్యాగ్‌లో టార్చ్ లైట్, రేడియో, అవసరమైన మందులు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టె మరియు కనీసం 2-3 రోజులకు సరిపడా పొడి ఆహార పదార్థాలను సిద్ధంగా ఉంచుకోవాలి.విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉన్నందున మొబైల్ ఫోన్లు మరియు పవర్ బ్యాంక్‌లను ఎప్పటికప్పుడు పూర్తిగా ఛార్జ్ చేసి పెట్టుకోవాలి.స్థానిక పోలీస్ స్టేషన్, రెవెన్యూ అధికారులు మరియు అత్యవసర సేవల ఫోన్ నంబర్లను దగ్గర ఉంచుకోవాలి.వరదలు వచ్చే సమయంలో వరదల తీవ్రత ఉన్నప్పుడువదంతులను నమ్మకండి కేవలం ప్రభుత్వ అధికారులు రేడియో లేదా టీవీల ద్వారా ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మండి. లోతట్టు ప్రాంతాల్లో ఉండేవారు వెంటనే అధికారుల సూచనల మేరకు ఎత్తైన లేదా సురక్షిత ప్రాంతాలకు పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళాలి.ఇళ్లలోకి నీరు చేరుతుంటే వెంటనే మెయిన్ స్విచ్ (వీజదీ) ఆపివేయాలి. తడి చేతులతో స్విచ్‌లు ముట్టుకోకూడదు.వరద నీరు ప్రవహిస్తున్నప్పుడు ప్రవహిస్తున్న వరద నీటిలో నడవడానికి లేదా బైక్‌లు, కార్లు దాటించడానికి అస్సలు ప్రయత్నించవద్దు. నీటి ఉధృతి ఏ క్షణమైనా పెరగొచ్చు. చెరువులు, అలుగులు, వాగుల దగ్గరకు చేపలు పట్టడానికి లేదా సెల్ఫీల కోసం వెళ్ళడం ప్రాణాంతకం.కలుషిత నీరు తాగవద్దు వరద సమయంలో తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. నీటిని బాగా కాచి, చల్లార్చిన తర్వాతే తాగాలి.గ్రామాల్లోని యువత మరియు స్వచ్ఛంద సంస్థలు అధికారులతో సమన్వయం చేసుకుంటూ, అత్యవసర పరిస్థితుల్లో ఒకరికొకరు సహాయం చేసుకోవడం ఉత్తమం. అని సూచించారు ఈ జాగ్రత్త లు ఒక గడ్కోల్ గ్రామమే కాకుండా సిరికొండ మండలం లోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వీడీసీ (ఎణజ) సభ్యుల స్వచ్ఛంద సంస్థలు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని కోరారు

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



కామేపల్లి, నేటి శుభోదయ ::: ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ అగ్రికల్చర్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆశీస్సులతో తాళ్ల గూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నల్లమోతు వెంకట నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లమోతు బుచ్చయ్య, వైస్ ప్రెసిడెంట్ బండారి రాజు, జనరల్ సెక్రెటరీ వేముల రమేష్ , సెక్రటరీ ఎస్.కె నాగులుమీరా, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు నల్లమోతు నగేష్, పుచ్చకాయల రామకృష్ణ, వెనకపాటి నాగయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, సింగం వీరబాబు, భోశీగాని సత్యనారాయణ, పెరుగు నాగరాజు,



నునావత్ దేవా, గ్రామ శాఖ సలహాదారులు బొల్లు వెంకటేశ్వర్లు (సారబాబు ),పుచ్చకాయల అప్పారావు, పుచ్చకాయల వెంకటయ్య,పుచ్చకాయల ప్రభాకర్, వెనుకపాటి హనుమంతు, కంపసాటి అచ్చయ్య, బాల బోయిన వేలాద్రి లు ఎన్నికయ్యారు. ఈ కమిటీకి సహకరించిన కామేపల్లి మండల సొసైటీ చైర్మన్ టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని నరసింహారావు, బొల్లు సారబాబు, గ్రామ సర్పంచ్ లకవత్ సునీత, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, తాళ్లగూడెం గ్రామంలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, కామేపల్లి మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, తోటకూర శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనాకుల హనుమంతరావు, తాళ్లగూడెం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు సహకారంతో ఏకగ్రీవం చేయడం జరిగింది.

## అధిక జేష్ఠ మాస అమావాస్య విశేషమైన సోమావతి అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జేష్ఠ మాస బహుళ అమావాస్యతో కూడిన సోమవతి అమావాస్య సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.71,000/-ల విలువ కలిగిన తవుడు, గో దాణా, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.61,000/-, టేకులపల్లి గోశాలకు రూ.8,000/-, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 2,000/-ల విలువ గలిగిన పచ్చిగడ్డిని దాతల పక్షాన వితరణ చేశారు. ఈ అమావాస్య నాడు గోదానాకు ధన, వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్వయంభూగా వెలసిన ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశీస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేశారు. ఈ గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరిసెట్టి మల్లేశం, వల్లా లింగయ్య దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, బుర్రి చంద్రయ్య, వంగవీటి నవీన్, కందిబండ రమేష్, పులిపాటి సంపత్, సుంకర యల్లారావు, కటకం శ్రీను, ఆత్మకూరి రామారావు, మిట్టపల్లి ప్రభాకర్, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, శేరి శ్రీనివాసరెడ్డి, దివ్వెల నరేష్ దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## కేశంపేట ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపర్చాలి

- బీజేవైఎం నేత శివాజీ డిమాండ్



కేశంపేట, నేటి శుభోదయం:కేశంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెంటనే రెండో డాక్టర్‌ను నియమించాలని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్లాపూర్ శివాజీ డిమాండ్ చేశారు. గత మే నెలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆసుపత్రిని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ముఖ్యంగా 24 గంటల వైద్య సేవల కోసం రెండో డాక్టర్ అవసరమని, అలాగే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల్లో సిబ్బంది కొరత కారణంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని వివరించారు. తన వినతిని పరిగణనలోకి తీసుకుని ఉపకేంద్రాలకు సిబ్బంది కేటాయించినందుకు డీఎంహెచ్ఓ కు కృతజ్ఞతలు తెలిపారు.అయితే, ఇచ్చిన హామీ మేరకు డిప్యూటేషన్లు రద్దు చేయడం, రెండో డాక్టర్ నియామకం వంటి అంశాలు ఇంకా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటేషన్ల కారణంగా ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఏర్పడి రోగులు ఇబ్బందులు పడుతున్నారని, పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేక తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో కలిసి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ప్రతి చుక్క అమూల్యం.. జల్ జీవన్ మిషన్‌తో ప్రజల్లో చైతన్యం

స్వచ్ఛమైన నీరు -- ఆరోగ్యకర జీవనం.. జల్ మహోత్సవంలో అధికారుల పిలుపు




కేశంపేట , నేటి శుభోదయం:కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ -- జల్ మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది గ్రామ ప్రజలకు నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి కుటుంబం స్వచ్ఛమైన నీటిని ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వాటర్ ట్యాంకులకు పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో నీటి సరఫరా నిర్వహణకు సంబంధించిన పూర్తి బాధ్యతలను గ్రామ పంచాయతీకి అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్, వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్, గ్రామ కార్యదర్శి మురళి, ఇన్‌చార్జ్ నరేష్ కుమార్, ఏఈలు ప్రదీప్, మోహిన్, జేఎల్ చరణ్, ల్యాబ్ సిబ్బంది గోపాల్, ఆశా వర్కర్ జ్యోతి, ఉపాధ్యాయులు సుచరిత, షాహీన్, గ్రామ నాయకులు రాజు, జిన్నారం శ్రీకాంత్, బాలకృష్ణతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిషరీస్ ల్యాండ్ సర్వ్ పూర్తి.... కబ్జాకోరులకు హెచ్చరిక

మంథని అధ్యక్షులు క్రాంతి కుమార్



మంథని , జూన్ -15,నేటి శుభోదయ: ఐటీ మినిస్టర్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఫిషరీస్ ల్యాండ్ సర్వే పూర్తి ఐనట్లు మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతారావేని క్రాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారి చెరువు పక్కన సర్వే నెంబర్ 20 లో గల ఒక ఎకరం 38 గుంటలు ఫిషరీష్ ఫాండ్ కు సంబందించిన ల్యాండ్ ను ఐటీ శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్వే చేపించడం జరిగింది. కొంత మంది కబ్జా కోరులు ఇట్టి మా ఫిషరీస్ కు చెందిన ల్యాండ్ ను కబ్జా చేయడం జరుగుతుంది. ఇట్టి కబ్జా కోరులపై తగు చర్యలు తీసుకోబడును అని మంథని మత్స్య శాఖ తరుపున హెచ్చరించడం జరుగుతుంది. ఈ యొక్క ఫీషరీస్ ల్యాండ్ ను సర్వే చేపించండానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు కు అదేవిదంగా మంథని అర్డివో , ఎంఆర్ఓ లకు మత్స్యశాఖ తరుపున ధన్యవాదములు తెలిపారు.

## వ్యవసాయ రంగ సంక్షోభానికి పాలకులే కారణం,

ఏఐకేఎంఎస్ రాష్ట్ర నేత ఎం రాజేంద్రప్రసాద్

విజయవంతంగా ముగిసిన ఏఐకేఎంఎస్ మండల 7వ మహాసభ




తిరుమలాయపాలెం /జూన్ 15/నేటి శుభోదయ: అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)బచ్చోడు లో జరిగిన తిరుమలాయపాలెం మండల 7వ మహాసభకు ముందుగా సీనియర్ నాయకులు పేరం పట్టాభి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు సభలో ఎం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో రైతంగ పరిస్థితి చాలా దీనంగా ఉందని దీనంతటికీ పాలకులు అనుసరిస్తున్నరైతంగ వ్యతిరేక విధానాలే కారణం గత 12 సంవత్సరాల నుండి బిజెపి కూటమి ప్రభుత్వం కార్పొరేట్ ఆర్థిక విధానాల మూలంగా వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో పడ్డదని ఆరోపించారు నూటికి 70% శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వ్యవసాయ రంగాన్ని మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అతివృష్టి అనావృష్టి సమస్యలు ఎదుర్కొని రైతాంగం పంటలు పండిస్తే పంటలకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటలను బాధ ఆవేదనతో ప్రభుత్వ విధానాలకు నిరసనగా దగ్ధం చేస్తున్న స్థితి కూడా నేడు ఉంది, భారతదేశ వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలు శాసిస్తున్నాయి ఆ కంపెనీలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ సకల రంగాలను వారి అనుకూల కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ఊడగం చేస్తుంది, విత్తన కంపెనీలు విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను మార్కెట్లకు పంపుతా ఉంది వేల కోట్ల రూపాయల విత్తన వ్యాపారం నడుస్తా ఉంది వాటిని అరికట్టే చర్యలు చేపట్టటం లేదు వాణిజ్య ఒప్పందాల పేరుతో మన దేశానికి అవసరం లేని వాటిని కూడా దిగుమతులు చేసుకుంటూ ఉంది దానివల్ల ఇక్కడ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మన దేశం ఎగుమతి చేసే సరుకులపై అమెరికా అనేక ఆంక్షలు విధిస్తుంది దానికి ప్రభుత్వం తల ఊపుతా ఉంది స్వదేశీ ప్రభుత్వమని చెప్పుకునే వీరు ఒక్క మాట కూడా ఎదురు మాట్లాడలేదని స్వదేశీ ముసుగులో విదేశీ సామ్రాజ్యవాదులకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు, మోడీ విధానాలనే రేవంత్ రెడ్డి కూడా అమలు చేస్తున్నాడు ఈయన గాలిలో మేడలు కడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాడు పంటల కొనుగోలు విషయంలో ఘోరంగా వైఫల్యం చెందారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై విమర్శించుకుంటూ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతు కూలీ సంఘం ఉద్యమించాలని కోరారు,




ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ప్రకాష్ జిల్లా సహాయ కార్యదర్శి పి నాగయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు నగేష్ పేరం పట్టాభి, బ్రహ్మాచారి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,పేరం వెంకటేశ్వర్లు,మల్సూరు, మల్లయ్య, బింగి శ్రీను,లింగన్న తదితరులు పాల్గొన్నారు అనంతరం తిరుమలాయపాలెం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గొర్రెపాటి వీరస్వామి కార్యదర్శిగా అచ్చ ఉప్పలయ్యతో పాటు మరో పదకొండు మందితో కమిటీని ఎన్నుకున్నారు.

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు గ్రీన్ సిగ్నల్ దిశగా అడుగులు

భూ సేకరణపై వెంటనే చర్యలు: ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్

షాద్నగర్ దాహార్తి తీర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రత్యేక జీవో అవసరం లేదు.. రిజర్వాయర్ నిర్మాణానికి మార్గం సుగమం

తాగునీరు--సాగునీటి సమస్యల పరిష్కారానికి కీలక భేటీ



షాద్నగర్, నేటి శుభోదయం:లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రయత్నాల్లో మరో కీలక ముందడుగు పడింది. షాద్నగర్ నియోజకవర్గ ప్రజల తాగునీటి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో సోమవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌ను కలిసి రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్నగర్ ప్రాంతంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడంతో పాటు సాగునీటి అవసరాలు కూడా తీరుతాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ సలహాదారును కోరారు.దీనికి స్పందించిన ఆదిత్యనాథ్ దాస్, రిజర్వాయర్ నిర్మాణంలో భూ సేకరణ అత్యంత కీలకమని, ముందుగా ఆ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భూ సేకరణకు సంబంధించి తక్షణమే కార్యాచరణ రూపొందేలా తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు ప్రత్యేక జీవో అవసరం లేదని, ఇది ఇప్పటికే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో అనుసంధానమై ఉన్నందున అదనపు అనుమతులు అవసరం లేదని స్పష్టం చేశారు.భూసేకరణ అంశంపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తానని తెలిపారు. ఈ భేటీలో ఎఎంసి డైరెక్టర్ టి. కర్ణాకర్, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం త్వరలోనే కార్యరూపం దాల్చుతుందనే ఆశలు ఈ పరిణామంతో మరింత బలపడ్డాయి.

# బీసీ హాస్టల్ కు స్వాగతం

-పాఠశాలల పునః ప్రారంభం.

-పదవ తరగతిలో బీసీ హాస్టల్ లో 100% ఉత్తీర్ణత.

--హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేకంగా ట్యూషన్ ఏర్పాటు.




ఏన్కూరు, నేటి శుభోదయ::వేసవి సెలవులు అనంతరం సోమవారం పాఠశాలలో పునః ప్రారంభించారు. సోమవారం అమావాస్య కావడంతో విద్యార్థుల హాజరు శాతం స్వల్పంగా కనిపించింది. పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ అక్కడక్కడ బ్యానర్లు కనిపించాయి. ఏన్కూరు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో విద్యార్థులు వినూత్న రీతు లో కొత్త విద్యార్థులకు స్వాగతం పలికారు. బీసీ హాస్టల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు బిసి హాస్టల్ వార్డెన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. బీసీ హాస్టల్ లో క్రమశిక్షణతో పాటు ప్రత్యేకంగా ట్యూషన్ టీచర్ ని ఏర్పాటు చేసి విద్యార్థులను చదివిస్తున్నామని, వ్యక్తిగత శ్రద్ధతో పాటు వారానికి ఒకసారి ప్రభుత్వ డాక్టర్ చేత పిల్లలకు చెకప్ చేస్తున్నామని తెలిపారు. మెనూ ప్రకారం చక్కటి భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యా సంవత్సరానికి హాస్టల్లో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మా హాస్టల్ విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించగా నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, బిసి హాస్టల్లో చక్కటి వాతావరణంతో పాటు ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం ట్యూషన్ ఉంటుందని అందుకు బీసీ హాస్టల్ లో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా విద్యార్థులను , తల్లిదండ్రులను కోరారు.

## చిన్నారుల చిరునవ్వుల మధ్య 'అమ్మ మాట--అంగన్వాడీ బాట'

ఆడుతూ పాడుతూ నేర్చుకునే అద్భుత వేదిక అంగన్వాడీ




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, నాణ్యమైన ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలు గురించి వివరించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు, పాటలు, వినోదాత్మక బోధన ద్వారా పిల్లలకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తూ వారి అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి. లక్ష్మి, కె. మమత, పి. సునంద పాల్గొని తల్లిదండ్రులకు పలు సూచనలు, అవగాహన కల్పించారు.

## బాధితురాలికి న్యాయం జరిపించే వరకు వదిలేది లేదు

- నిందితుడుని బహిరంగంగా ఎన్ కౌంటర్ చేయాలి- రాష్ట్రంలో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా ఉంది - నిమ్స్‌లో బాధితురాలిని పరామర్శించిన బీజేపీ అగ్రనేతలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో మహిళల రక్షణ ప్రశ్నార్థకంగా మారిందని, శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిందనడానికి ఖమ్మం నగరంలో జరిగిన అమానుష ఘటనే నిదర్శనమని భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం ఖమ్మంలో 12 ఏళ్ల మైనర్ బాలికపై గౌస్ పాషా అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, ఐదు అంతస్తుల భవనం పైనుంచి కిందికి తోసి హతమార్చేందుకు ప్రయత్నించిన ఘటనపై వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాక్షసత్వాన్ని తలపించే ఈ దారుణమైన ఘటనలో ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని సోమవారం బీజేపీ బృందం స్వయంగా పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితిని చూసి బీజేపీ జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దేవకీ వాసుదేవరావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలిని స్వయంగా పరీక్షించిన నాయకులు, ఆమె తీవ్రమైన ట్రోమాలో ఉందని, ఎవరైనా తాకితే భయంతో ఉలిక్కిపడుతోందని, బాలిక వెన్నుముక దెబ్బతినడంతో రెండు కాళ్లు పక్షవాతానికి గురయ్యాయని వివరించారు. శరీరమంతా మల్టిపుల్ ఫ్రాక్చర్లు, చేతులు, పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయని, పన్నెండేళ్ల బాలికపై 57 ఏళ్ల వ్యక్తి చేసిన ఈ రాక్షస చర్యను మానవీయ కోణంలో ఎవరూ క్షమించలేరని వారు పేర్కొన్నారు. నిందితుడు రౌడీషీటర్ అని అందరికీ తెలిసి కూడా ప్రభుత్వం అతడిని కాపాడే ప్రయత్నం చేస్తోందని, ఇటువంటి వ్యక్తులపై చర్యలు లేకపోవడం వల్లనే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని వారు మండిపడ్డారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో సుమారు 563 పోక్సో కేసులు నమోదయ్యాయని, రికార్డు అయినవే ఇన్ని ఉంటే, ఫిర్యాదు చేయలేనివి ఇంకా ఎన్ని ఉంటాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే బాధితురాలిని ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి, ఆపై నిమ్స్‌కు తరలించినా, ప్రభుత్వం తరపున కనీస ఆర్థిక సహాయం అందలేదని వారు ఆరోపించారు. స్థానిక రాజకీయ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ఈ కేసును మాఫీ చేయడానికి ప్రయత్నించారని, వారి వివరాలను ఆర్‌టిఐ ద్వారా సేకరిస్తున్నామని, నిందితుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, బాలికకు జీవితాంతం తోడుగా ఉండేలా ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు స్పష్టం చేశారు. నిందితుడిని బహిరంగంగా ఎన్‌కౌంటర్ చేయాలని, లేనిపక్షంలో కేసును తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. బాధితురాలికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన న్యాయం జరగాలని, నిందితుడికి కఠిన శిక్ష పడేవరకు బీజేపీ పోరాటం ఆపేది లేదని వారు హెచ్చరించారు. హోం మంత్రి, ముఖ్యమంత్రి కనీసం పరామర్శించే మానవత్వం చూపకపోవడం సిగ్గుచేటని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితురాలికి మెరుగైన వైద్యం, తగిన ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయకులు మేకల నాగేందర్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బోయల వెంకట్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పమ్మీ అనిత, మంద సరస్వతి, ఫణి కుమారి , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రత్న, డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డికి ఘన పదవీ విరమణ సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శుభోదయ)భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం రాఘవ నిలయం భద్రాచలంలో అత్యంత ఘనంగా జరిగింది. భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు మరియు ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం మరియు రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ... "ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుండెల్లో నిలిచారు. ఈ ఘనత ఒక్క డాక్టర్ కోటిరెడ్డికే దక్కుతుంది" అని కొనియాడారు. ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.అనంతరం డాక్టర్ కోటిరెడ్డి దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరూ ఆయన పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆ రామచంద్ర మహాప్రభువును ఆకాంక్షిస్తూ ప్రార్థించారు.ఈ కార్యక్రమం భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ జి.వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి మరియు మారం వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి ప్రముఖులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ రామిరెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి,బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ నరసింహ రెడ్డి, డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ సుకృత, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ పవన్ రెడ్డి, గీతా పావని, , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ్ రెడ్డి దంపతులు మరియు రెడ్డి నియోజకవర్గ సోదర సోదరీమణులు దంపతులతో సహా పాల్గొని కోటిరెడ్డి కి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# బస్టాండ్ ఏర్పాటు చేయాలి

--రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

--మండల తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన బీజేపీ నాయకులు.



ఏన్కూర్, నేటి శుభోదయ::మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో బస్టాండ్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి పార్టీ నాయకులు సోమవారం ఏన్కూరు మండల తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావుకువినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంలోని పలు అంశాలను పార్టీ నాయకులు వెల్లడించారు.... ఏన్కూరు ప్రధాన సెంటర్లో బస్టాండ్ ఏర్పాటు చేయటంతో పాటు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు , ప్రభుత్వ ఆసుపత్రికి దారిలో జీబ్రాను లైన్స్ ఏర్పాటు చేయాలని, ఎంపీడీవో , తాహ సిల్దారు కార్యాలయం ముందు రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బిజెపి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నల్లమోతు రమేష్, మోరబోయిన కృష్ణ, గణేష్ రాములు, సుజాత, తదితరులు వినతిపత్రం అందజేశారు.

# కువైట్‌లో విదేశీ పెట్టుబడిదారులకు 15 ఏళ్ల గోల్డెన్ వీసా మంత్రిమండలి కీలక ఆమోదం



కువైట్ సిటీ, నేటి శుభోదయ ::: దేశంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్ డిఐ ) పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా కువైట్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులైన విదేశీ పెట్టుబడిదారులకు 15 సంవత్సరాల కాలపరిమితితో కూడిన 'గోల్డెన్ వీసా' మంజూరు చేసేందుకు కువైట్ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వ గెజెట్ "కువైట్ అల్ యౌమ్" లో ప్రచురించారు.డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అథారిటీ సిఫార్సుల ఆధారంగా అంతర్గత మంత్రిత్వ శాఖకు చెందిన రెసిడెన్సీ విభాగం ఈ దీర్ఘకాలిక గోల్డెన్ వీసాలను జారీ చేస్తుంది. పెట్టుబడి సంస్థల యజమానులు, భాగస్వాములు (పార్ట్నర్స్), మేనేజర్లు, అథారిటీ గుర్తింపు పొందిన ఉన్నతాధికారులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ఈ నూతన పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారు.గోల్డెన్ వీసా పొందేందుకు ఉండాల్సిన ముఖ్య నిబంధనలు. పెట్టుబడి పెట్టే సంస్థకు చెల్లుబాటు అయ్యే ఇన్వెస్ట్‌మెంట్ లైసెన్స్ ఉండాలి. దరఖాస్తుదారు ఆ సంస్థలో అధికారికంగా నమోదై ఉండాలి. వీసాతో పాటు ఎటువంటి నేర చరిత్ర లేదని ధృవీకరించే సర్టిఫికేట్ (పీసీసీ), చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్‌ను సమర్పించాల్సి ఉంటుంది.సదరు పెట్టుబడి సంస్థ యొక్క మొత్తం పెట్టుబడి విలువ కనీసం 50 లక్షల కువైట్ దినార్లు, అలాగే కనీస మూలధనం 10 లక్షల దినార్లుగా ఉండాలి. ఈ మూలధనాన్ని దేశంలోనే పెట్టుబడిగా పెట్టినట్లు తగిన ఆధారాలను చూపించాల్సి ఉంటుంది.సంస్థకు కువైట్‌లో సొంతంగా పనిచేసే కార్యాలయం ఉండటంతో పాటు, సంబంధిత అధికారులు నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం కువైట్ పౌరులకు (స్థానికులకు) తప్పనిసరిగా ఉపాధి కల్పించాలి.అవసరమైన పత్రాలన్నింటినీ సమర్పించిన తర్వాత, ఐదు పని దినాలలోపు అథారిటీ దరఖాస్తుపై తుది నిర్ణయం తీసుకుంటుంది. నిబంధనలన్నింటినీ సక్రమంగా పాటిస్తూ సంస్థ కొనసాగుతున్నంత కాలం ఈ రెసిడెన్సీని పొడిగించుకునే (రిన్యూవల్) అవకాశం కూడా ఉంటుంది.వీసా రద్దుకు కారణాలు:నకిలీ పత్రాలు సమర్పించినా, తప్పుడు సమాచారం ఇచ్చినా, అవినీతి కేసుల్లో శిక్ష పడినా ఈ వీసా రద్దవుతుంది. అలాగే పెట్టుబడి కార్యకలాపాలు ప్రారంభించకపోయినా, ఒక ఏడాది కంటే ఎక్కువ కాలం వ్యాపారాన్ని నిలిపివేసినా లేదా సంస్థ లైసెన్స్ రద్దయినా గోల్డెన్ వీసాను ప్రభుత్వం రద్దు చేస్తుంది.ఒకవేళ రెసిడెన్సీ గడువు ముగిసినా లేదా రద్దయినా, పెట్టుబడిదారులు తమ ఆర్థిక, చట్టపరమైన లావాదేవీలను పూర్తి చేసుకునేందుకు వీలుగా 90 రోజుల పాటు కువైట్‌లో కొనసాగేందుకు అనుమతిస్తారు. ప్రత్యేక పరిస్థితులలో ఈ గడువును గరిష్టంగా 180 రోజుల వరకు పొడిగించేందుకు కూడా నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయి.కువైట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకర్షించడానికి ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# బడులకు నామమాత్రంగా హాజరు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాల లకు అమావాస్య ఎఫెక్ట్ పడింది. పాఠశాలలు ప్రారంభం సందర్భంగా సోమవారం తొలిరోజు అంతంతమాత్రమే విద్యార్థులు హాజరైయ్యారు. ప్రారంభం రోజున విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. పచ్చటి తోరణాలు, పూలు చల్లుతూ విద్యార్థులను అహ్వానించారు. పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలను కూడ ప్రారంభించారు. పండుగ వాతావరణంలో పున ప్రారంభం జరిగింది. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పాఠశాల లను పర్యవేక్షించారు. తొలి రోజే విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలను అందించారు.



# టెట్ పరీక్షలకు సర్వం సిద్ధం

జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శు భోదయ),జిల్లాలో నిర్వహించనున్న టీజీ టెట్ జూన్--2026 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 16 నుండి జూన్ 22 వరకు మొత్తం ఐదు రోజుల పాటు పది సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు .జిల్లాలో మొత్తం 1,217 మంది అభ్యర్థులు టెట్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం పాల్వంచలోని అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీను పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రానికి చేరుకుని హాల్ టికెట్‌తో పాటు సంబంధిత గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటించి విజయవంతంగా పరీక్ష రాయాలని ఆకాంక్షించారు.

## మెదక్ జిల్లా ఇంఛార్జి డి.ఎం.హెచ్.ఓ. గా డాక్టర్ బి.గణేశ్వర్ రాథోడ్



మెదక్, నేటి శుభోదయ ::: మెదక్ జిల్లా ఇంఛార్జి వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డాక్టర్ బి.గణేశ్వర్ రాథోడ్ , డిప్యూటి సివిల్ సర్జన్ ను నియమిస్తూ వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర డైరెక్టర్ డా.రవీంద్ర నాయక్ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ, నర్సాపూర్ డివిజన్, డా.జయమాలిని , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ. మెదక్, డా.హరి ప్రసాద్ , అడ్మినిస్ట్రటివ్ ఆఫీసర్, డా.నవ్య , ప్రోగ్రాం ఆఫీసర్ , డా.జయశ్రీ , డా.షరీఫ్, డా.వినయ సుశీల్, డా.అనిల్ , డా.శీల్, డా.సాయి సిందుజా, డా.సౌమ్య, డా.సారిక , పి.ఎం.ఓ. శంకర్ , డిప్యూటి డెమో అన్వర్, డి.పి.ఎం.ఓ, లక్ష్మణ్, , ఆఫిస్ సూపరింటెండెంట్ సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ అన్వర్, సంజీవ్, సి.సి. అఖిల్, భాగ్యమ్మ , నిర్మల, ఆనందం, స్టాన్లీ, ఖాజా పాష, హెల్త్ ఎదుకేటర్లు ప్రేమలత , శోభ, విజయలక్ష్మి ,ఎన్.హెచ్.ఎం .ఏ.ఓ. రమేష్ , ఎన్.హెచ్.ఎం. డి.పి.ఎం. కోట , లాబ్ టెక్నీషియన్లు ఎక్బాల్ , సంజయ్, భూపతి , మొహసిన్ , ప్రభాకర్ , డి.డి.ఎం. శ్రీలత , స్నేహ , సంగీత, నిఖిల్,నవీన్, ఆఫిస్ సిబ్బంది హాజీ , నాగలక్ష్మి, శారద తదితరులు అభినందించిన వారిలో వున్నారు . సీనియర్ అసిస్టెంట్ అన్వర్ ఆధ్వర్యంలో ఆఫిస్ ఏ.ఓ, తదితరులు డి.ఎం.హెచ్.ఓ.ను ఘనంగా సన్మానించారు .

# బాపూజీ నగర్ లో సెల్ టవర్ అనుమతులు రద్దు చేయాలి

కలెక్టర్ అంకిత్ కి వినతి పత్రం అందజేసిన నివాసులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శుభోదయ)బాపూజీ నగర్ నివాస సముదాయల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ అనుమతులను రద్దు చేయలని నిర్మాణం నిలుపుదల చేయాలని కోరుతూ బాపూజీ నగర్ పాల్వంచ నివాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. బాపూజి నగర్ 2 వ లైన్ లో ఇంటి నెంబర్ 20/6/92 ఇంటి ఓనర్





రాంబాబు హాస్టల్ వార్డెన్ ఇంటి పై జి ప్లస్ టు లో ఎయిర్టెల్ టవర్ నిర్మించాలని నిర్మాణం చేపట్టినారు .చుట్టు పక్కల వాల్లు వెళ్ళి అడిగినప్పుడు హౌస్ ఓనర్ నేను సెల్ టవర్ నిర్మించటం లేదు. సోలార్ పెట్టుకుంటున్నాను అని చెప్పుకుంటు జి౦2 పైన నిర్మాణం పూర్తి చేసినాడు అతని ఇంటి పొడవు 68" ఇంటి వెడల్పు 22" రోడ్డు ప్రక్కన నివాస సముదాయల మధ్య టవర్ నిర్మించటం వలన రేడియేషన్ విడుదలై, వివిద వ్యాధులు కాన్సర్ వచ్చే ప్రమాదం ఉండటం వలన నిర్మాణ అనుమతులు రద్దు చేయాలని నిర్మాణాన్ని ఆపాలని బాపూజీ నగర్ వాసులు విన్నవించు కుంటు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేద విద్యార్థులకు వరం

-వెల్జాల్ గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం

విద్యా కమిషన్సభ్యులు చారకొండ వెంకటేష్ కు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ సన్మానం



నేటిశుభోదయ: తలకొండపల్లి:తెలంగాణ రాష్ట్రంలోని పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యా రంగంలో ఒక వరంగా నిలుస్తోంది.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని,తెలంగాణ పబ్లిక్ స్కూల్ ద్వారా వెల్జాల్ గ్రామ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు.అలాగే, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు మరియు ముఖ్యంగా చారకొండ వెంకటేష్ సేవలను ఆయన అభినందించారు.భవిష్యత్తులో కూడా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి ఇదే విధంగా సహకారం అందించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అయిల్ శ్రీశైలం గౌడ్ కోరారు.

# టీజీఈ హైట్స్ కు 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరిన ఉద్యోగ సంఘ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీజీఈ హైట్స్ (తెలంగాణ ఉద్యోగుల, పెన్షనర్ల హౌస్ బిల్డింగ్ కోఆపరేటివ్ సొసైటీ) కి 33/11 కెవిఎస్ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్, హౌస్ బిల్లింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి శేషు ప్రసాద్, డాక్టర్ పి విజయ్ కుమార్ లతో కలిసి సబ్ స్టేషన్ నిర్మాణానికీ స్థలం కేటాయించ వలసిందిగా కోరారు. దీనికై దివాకర టిఎస్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణానికి సహకరిస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాస్ టీజీఈ హైట్స్ యొక్క పనుల పురోగతిని కలెక్టర్ కి వివరించడం జరిగింది, 576 ఉద్యోగుల కుటుంబాలకు సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని టిజిఈ హైట్స్ లో పార్కింగ్ కోసం మూడు బహుళ అంతస్తుల పార్కింగ్ ని ఏర్పాటు చేస్తున్నామని, సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు ల్యాండ్ తక్కువగా ఉన్నందున రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్ పరిసర ప్రాంతంలోని ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని, వాటి నుండి ఒక ఎకరం ల్యాండ్ ని సబ్ స్టేషన్ నిర్మాణానికి కోరినట్లు వివరించారు. టీజీఈ హైట్స్ లో జరుగుతున్న పనుల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కోశాధికారి వెంకన్న పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా ఉచితంగా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి

డి సీత లక్ష్మి ఐద్వా పట్టణ కార్యదర్శి..ధరల పెరుగుదలపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శుభోదయ) పేదలందరికీ ఉచితంగా 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డిసీతలక్ష్మి డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలపై భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ పచ్చిమాస్యాలో నెలకొన్న విద్య పరిస్థితులను సాకుగా చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అమాంతం పెంచేశారని అన్నారు. ఆ ప్రభావంతో అన్ని రకాల నిత్యవసర వస్తువులపై పడి ధరలు ఆకాశానికి అంటుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగటం లేదని అన్నారు. వేతనాలు పెరగక నిత్యాసరా వస్తువులు తో సహా కూరగాయల ధరలు సైతం మండిపోవడం తో పేదవాడి పూట గడవటం కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఉద్ధరిస్తున్నామని ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పే మోదీ సర్కార్ తన 12 ఏళ్ల పదవీకాలంలో ప్రతి వస్తువుపై 1200 సార్లు ధరలు పెంచారని ఆరోపించారు. రాష్ట్ర పాలకులు సైతం కేంద్ర బాటలను ఉపయోగిస్తూ పేదోల ఆర్థిక పరిస్థితులను గాలికి వదిలేసి సంక్షేమం పేపర్లకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజ్ సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఎం సుబ్బలక్ష్మి ఉస్తేల జ్యోతి పూర్ణ సీత తదితరులు పాల్గొన్నారు

# పేద పిల్లల ఆకలి తీర్చే మహాయజ్ఞం

- ప్రభుత్వ బడుల్లో బ్రేక్‌ఫాస్ట్‌తో కొత్త ఉదయం
- రూ.800 కోట్లతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట
- భావోద్వేగం తో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభం




హైదరాబాద్, నేటి శుభోదయ ::: "పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లకూడదు. ప్రతి విద్యార్థి కడుపునిండా తిని, ఆనందంగా చదువుకోవాలి" అనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం వేలాది పేద కుటుంబాలకు ఆశాకిరణంగా మారిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్, పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వారంలో ఆరు రోజుల పాటు పాలు, రాగి జావా, ఇతర పౌష్టికాహార పదార్థాలను అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం దాదాపు రూ.800 కోట్ల భారీ వ్యయాన్ని భరిస్తోందని వెల్లడించారు."పేద తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవాలని కలలు కంటారు. ఆ కలలకు ఆకలి అడ్డంకి కాకూడదు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చాం" అని మంత్రి భావోద్వేగంగా అన్నారు.ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసేందుకు 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలల నుంచి కూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. "ప్రభుత్వ ఉద్యోగాలు కావాలి. ప్రభుత్వ పథకాలు కావాలి. కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు వద్దు అనే భావన సమాజంలో ఉంది. ఆ ఆలోచనను పూర్తిగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు అందిస్తాం" అని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు."ఆకలి లేని తరగతి గది, ఆరోగ్యవంతమైన విద్యార్థి బలమైన తెలంగాణ" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



ఏన్కూరు, నేటి శుభోదయ::తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను ఏన్కూర్ మండల కేంద్రంలోని ప్రధానలో సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలను అందిస్తున్న వ్యక్తిని పలువురు కొనియాడారు. భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, జిల్లా సెక్రెటరీ కొప్పుల ప్రభావతి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, భూక్య లాలు , రేపల్లెవాడ సర్పంచ్ సురేష్ నాయక్, గంగుల నాచారం సర్పంచ్ మల్కం లక్ష్మి, మాలోతు నర్సింహారావు , బగ్గు నాయక్ ,మైసారావు, దుద్దుకూరి భాస్కరరావు, చందమామ నరసింహారావు, నిమ్మల నరేందర్, చిన్నస్వామి, పంతగాని నరేష్, ఈఊరి సైదులు, రవి, బూదురి శేషయ్య, నల్లమల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శుభోదయ) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్,నర్రా రాము అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## కళ్యాణ్ కుటుంబాని పరామర్శించిన
# బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్





ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని ఉప్పలమడక గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తేళ్ళూరి కళ్యాణ్ కుటుంబాన్ని సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుమార్తె, వైరా అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ ఎస్ నాయకురాలు బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం

: మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ :: ఖమ్మం జిల్లా వైరా మున్సిపల్ పరిధిలోని రాజశేఖర్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ (కోడిగుడ్ల) రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. నరేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ పట్టణ అధ్యక్షులు అప్పల సురేష్, కిల్లారు కిరణ్, బోస్ రామకృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రేణుక చౌదరి ని కలిసిన నీరుడు లాజరస్



తిరుమలాయపాలెం జూన్ 15 నేటి శుభోదయ: మాజీ కేంద్రమంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు శ్రీమతి రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని వారి నివాస గృహం నందు సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం వైస్ చైర్మన్ నీరుడు లాజరస్ మర్యాదపూర్వకంగా ఆమెను కలిసి ఆమెకు శాలువా కప్పి బొకే అందించి గౌరవించినాడు. ఈ సందర్భంగా వారిరువు ప్రస్తుత పాలేరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి, ప్రజల సమస్యలు సామాజిక పరిస్థితులు పార్టీ పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరు గూర్చి కొంతసేపు చర్చించినారు. ఈ సందర్భంగా నీరుడు లాజరస్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల సమస్యలు ఆమెకి వివరించి ఎంపీ ల్యాండ్ నిధుల కేటాయించి సమస్యలపరిష్కారం కొరకు కృషి చేయాలని ఆమెని కోరినట్లు వివరించారు.

## అట్టహాసంగా పునః ప్రారంభమైన త్రివేణి పాఠశాలలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి పాఠశాల వేసవి సెలవులు ముగియటంతో సోమవారం చాలా అట్టహాసంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులందరికీ శుభాశీస్సులు అందిస్తూ మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. పాఠశాలల పునః ప్రారంభానికి అమావాస్య అడ్డంకిగా మారింది. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలని మొదటిరోజు పంపలేమని ముందస్తుగానే పాఠశాలకి సమాచారం అందించడం జరిగింది. మొదటిరోజు ఈ కార్యక్రమంలో విద్యార్థులని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వినూత్నంగా పుష్పగుచ్ఛాలు అందిస్తూ ఆహ్వానం పలికారు. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు అంతా పాఠశాల వారు ఏర్పాటు చేసిన సెల్ఫీపాయింట్ లో ఫోటోలు దిగారు. అదే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పిల్లలందరినీ ఉపాధ్యాయులు అక్షింతలతో ఆశీర్వదిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు. పిల్లలందరికి టీచర్లు తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ బొమ్మల్ని గిఫ్ట్ గా అందించడం జరిగింది . అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటలతోటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్ని రంజింప జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యనందించాలని ఎడ్యుకేషన్ విత్ ఎంటర్టైన్మెంట్ సంవత్సరంగా ఈ అకాడమిక్ ఇయర్ ను ప్రారంభించామని విద్యార్థులందరితోటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్నేహభావంతోనే మెలుగుతూ వారి వారి విషయాలలో అనుమానాలను నివృత్తి చేస్తూ, విద్య పట్ల వారిని ప్రేరేపిస్తూ చక్కని విద్య అందిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పుల్లమ్మ కు నివాళులు
## అర్పించిన బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్



ఖమ్మం , వైరా , నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని ఉప్పలమడక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ముత్తమాల పుల్లమ్మ పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మి మదన్‌లాల్ పాల్గొని, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 12 ఏళ్ల మోదీ పాలన దేశ అభివృద్ధికి బలమైన పునాది

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప




సికింద్రాబాద్ జిల్లా నేటి శుభోధయ జూన్ 15 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో చారిత్రాత్మక మార్పులకు నాంది పలికిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించరు . బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ మాట్లాడుతూ 2014లో దేశ ప్రజలు మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసం గత 12 ఏళ్లలో ఫలితాలను ఇచ్చిందన్నారు. "విశ్వాసం – – అభివృద్ధి -- జనకళ్యాణం" అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఆర్థిక రంగంలో దేశాన్ని ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెట్టేందుకు జీఎస్టీ అమలు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు. యువతలో స్వయం ఉపాధి అవకాశాలు పెరిగాయని, విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. సామాజిక సంక్షేమ రంగంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది పేదలకు ఆరోగ్య భద్రత కల్పించామని, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా మహిళలకు పొగరహిత వంట గ్యాస్ అందించామని, ప్రధాన మంత్రి



ఆవాస్ యోజన ద్వారా పేదలకు గృహాలు నిర్మించామని చెప్పారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా పారిశుధ్య విప్లవం తీసుకువచ్చామని వివరించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందే భారత్ రైళ్లు, కొత్త విమానాశ్రయాలు, ఆధునిక రైల్వే స్టేషన్లు, మెట్రో ప్రాజెక్టులు దేశాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని గౌతమ్ తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామని, యూపీఐ చెల్లింపులు ప్రపంచానికి భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని చాటాయని సంగప్ప పేర్కొన్నారు. ఆధార్ ఆధారిత సేవలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అవినీతిని తగ్గించి లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందించగలిగామని చెప్పారు. జాతీయ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీపడలేదని, సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడుల ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. అలాగే ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం అమలు, రామ మందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, కోట్లాది కుటుంబాలకు ఉచిత ధాన్యం పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచిందని వివరించారు. దేశం అభివృద్ధి చెందిన భారతంగా అవతరించేందుకు ప్రధాని మోదీ రూపొందించిన "వికసిత్ భారత్ -- 2047" లక్ష్య సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. దేశ అభివృద్ధి ప్రయాణం మరింత వేగంగా కొనసాగేందుకు ప్రజల ఆశీర్వాదం, సహకారం అవసరమని గౌతమ్ మరియు సంగప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్, సీనియర్ నాయకులు వెంకటరమణి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ మహంకాళి ఉపాధ్యక్షులు కనకట్ల హరి, ప్రధాన కార్యదర్శి లు నందు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్– రైతులకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి– ఉపాధి హామీ కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి– వైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, వైరా మండలం సాన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయా భివృద్ధికి దోహదపడేలా ఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహించాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పని స్థలాల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించడంతో పాటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల ప్రభావం వల్ల కార్మికులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గురించి మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు మహిళా సంఘ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు పనుల అమలు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించి పనులు నిర్వహిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతన వివరాలను అదే రోజున వారికి స్పష్టంగా తెలియజేయాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పవతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# పబ్లిక్ స్కూళ్లతో నాణ్యమైన విద్య

**–ముఖ్యఅతిథిగా హాజరైన విద్యా కమిషన్ సభ్యులు డా. చారకొండ వెంకటేష్**

**–సర్పంచ్ రాములమ్మ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు**




నేటిశుభోదయ తలకొండపల్లి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని (పీఎం సిరి ఉన్నంత పాఠశాల)ను తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని విద్యా కమిషన్ సభ్యులు డా. చారకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజల సమక్షంలో పాఠశాల ఆవరణలో చారకొండ వెంకటేష్ ను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డా. చారకొండ వెంకటేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో వెల్జాల్ గ్రామానికి (టి పి ఎస్ ) పాఠశాల మంజూరు కావడం వల్ల పరిసర ప్రాంతాల విద్యార్థులకు కూడా మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు కోరుకున్న విద్యాసంస్థ నేడు గ్రామానికి రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ పాఠశాల ఏర్పాటుతో విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, స్థానికంగానే నాణ్యమైన విద్యను పొందగలరని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, పాఠశాల గ్రామ భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ, పాఠశాల మంజూరుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి, విద్యా కమిషన్ సభ్యులు డా. చారకొండ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల మంజూరును స్వాగతిస్తూ గ్రామ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. అనంతరం గ్రామ పెద్దలు, నాయకులు కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, పాఠశాల విజయవంతంగా కొనసాగాలని చుట్టుపక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలకు రావడానికి బస్సు సౌకర్యం కల్పించాలని, వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులను, ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. విద్యార్థినులకు నగదు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి-- విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, ఎంఈఓ చాప్లా నాయక్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నసీమా సుల్తానా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, మాజీ ఎంపీపీ సి.ఎల్. శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎ.అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ముజీబూర్ రహమాన్, కల్వకుర్తి జేఏసీ చైర్మన్ ఎ.సదానందం గౌడ్, మాజీ ఎంపీటీసీలు జి.శ్రీనివాసమూర్తి, ఎం.అంబాజీ, మాజీ ఉపసర్పంచులు బి.నర్సింలు, అజీజ్, మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్, పి. అశోక్ బాబు, టి.కృష్ణయ్య గౌడ్, రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, వానరాశి వెంకటేష్, గోదా శ్రీరామ్, శేఖర్, శ్రీశైలం, సి.లింగం, పులిజాల విష్ణు, టి.రాఘవేందర్ గౌడ్, ఎ.శ్రీశైలం గౌడ్, చింతకాయల రాము, అంతారం, చౌదర్‌పల్లి, మదాయపల్లి గ్రామాల సర్పంచులు, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి. రమేష్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, యువజన ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# 1 వరకు మూడవ విడత దోస్త్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈనెల 21 వరకు ప్రధమ సంవత్సరం డిగ్రీలో చేరడానికి మూడవ విడత దోస్త్ అడ్మిషన్ల గడువు పొడిగించారని ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ సప్లిమెంటరీ లో పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆప్షన్లు 22 వరకు ఇవ్వవచ్చునని వెల్లడించారు.

# ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలేవి

**- నిబంధనలు ఉల్లంఘిస్తూ చోద్యం చూస్తున్న ఆర్టీవో అధికారులు**

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర టిఎస్ కి వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం సోమవారం పరిష్కృతిలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఇటికల రామకృష్ణ మాట్లాడుతూ విద్యాసంస్థలు పున: ప్రారంభం అయినా నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల సంబంధించిన బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాలం చెల్లిన బస్సులను కూడా విద్యార్థులను పరిమితికి మించి ఎక్కిస్తున్న ఆర్టీవో అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవడంలో ద్వంద వైఖరిని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బస్ కి ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఫిట్నెస్ లేని వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి ఓవర్ లోడుతో బస్సులు నడపడం వలన విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారని, బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ ,ఇన్సూరెన్స్, కాలుష్యం నియంత్రణ సర్టిఫికెట్స్ తో పాటు ప్రతి బస్సులో క్లీనర్, ఆయాలు ఉండే విధంగా ఆర్టీవో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని, ఫిట్నెస్ లేకుండా నడిపిస్తున్న స్కూలు బస్సులును వెంటనే సీజ్ చేయాలని అన్నారు. మోటార్ వాహనాల యాక్ట్ ప్రకారం బస్సులు నిబంధనలకు విరుద్ధంగా ఉల్లంఘించే పాఠశాలల డ్రైవర్లు విద్యాసంస్థల యాజమాన్యాలపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. లేనియెడల ప్రత్యక్షంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల బస్సులపై దాడులు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పవన్, వెంకట్, రాము, రాంబాబు, గోపి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనెజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారుల బాధ్యతతోనే ప్లాస్టిక్ రహిత గ్రామం సాధ్యం

**గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో కిరాణా షాపు యజమానులు, వ్యాపారులు మరియు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి, పశువులకు, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని ఆయన వివరించారు. అందువల్ల వ్యాపారులు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలో నిర్వహిస్తున్న దుకాణాలు, వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని తెలిపారు. బెల్ట్ షాపుల యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ సమయపాలనతో వ్యాపారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని మైనర్ బాలబాలికలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం విక్రయించవద్దని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతలు, ఆరోగ్యకరమైన వాతావరణం కొనసాగేందుకు ప్రతి వ్యాపారి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, ఉపసర్పంచ్ సఫూరా అమేర్, వార్డు సభ్యులు, వ్యాపారులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుత వ్యాపార నిర్వహణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. నిర్ధవెల్లిని స్వచ్ఛమైన, ప్లాస్టిక్ రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు

# ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 15, (నేటి శుభోదయ) ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు .ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

### ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు:

టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాకు చెందిన భూక్య సుమన్ తాను జన్మతః దివ్యాంగుడినని, అద్దె ఇంటిలో నివసిస్తూ జీవనం సాగించడం కష్టతరంగా మారిందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తదుపరి చర్యల కోసం గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు.మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బట్ట కృష్ణవేణి తన కుమార్తె దివ్యశ్రీ ఆరో తరగతి ప్రవేశం కోసం గురుకుల ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ సీటు రాలేదని, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత లేదని పేర్కొంటూ గురుకుల పాఠశాలలో సీటు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. దీనిపై తగు చర్యల కోసం ఆర్సీఓ, సోషల్ వెల్ఫేర్‌కు ఎండార్స్ చేశారు.సుజాతనగర్ మండలం చిమ్న తండా గ్రామానికి చెందిన భూక్య సేవ తన తండ్రి 2010లో మరణించారని, మరణ ధ్రువీకరణ పత్రం కోసం పలుమార్లు మీ సేవలో దరఖాస్తు చేసినప్పటికీ తిరస్కరణకు గురవుతోందని తెలిపారు. ఈ కారణంగా తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరుపై మార్చుకోలేకపోతున్నానని, సమస్య పరిష్కరించి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సుజాతనగర్ తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన స్వప్న తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, పూర్తిగా వర్షాధార సాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నానని, బోరు మరియు విద్యుత్ సదుపాయం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తదుపరి చర్యల కోసం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు.ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పరిధిలోని బాలాజీ తండాకు చెందిన భానోత్ అనూష తనకు సంబంధించిన రెండు వేర్వేరు భూముల భూభారతి రిజిస్ట్రేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత ధరణి అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాసోజు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ సుదగాని నియామకం





ఖమ్మం, నేటి శుభోదయ ::: సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ విస్తరణలో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీకి నూతన బాధ్యులను నియమించారు. సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ సిఫార్సుల ఆధారంగా ఈ నియామకాలు చేపట్టినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి.ఈ మేరకు కాసోజు శ్రీధర్‌ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించారు.కరుణాకర్ సుదగాని ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాలను జారీ చేశారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాలు నిర్వహించడం, సంస్థను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తారని, నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలకు న్యాయం అందించడంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలకు అవసరమైన సమాచారం అందేలా చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీల పునర్వ్యవస్థీకరణ కొనసాగుతోందని, అన్ని జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పారదర్శక పాలన సాధనకు సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన ఆయుధమని, దాని పరిరక్షణకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని, వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ అధ్యక్షులు ఎటి ఆంజనేయులు చేతుల మీదుగా కాసోజు శ్రీధర్, కరుణాకర్ సుదగాని లకు నియామక పత్రాలను అందజేశారు.నూతన బాధ్యులకు సంస్థ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లేబర్ కోడ్ల రద్దుకై ఉద్యమించాలి

**- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై దేశ వ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు తెలిపారు. సోమవారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో రావి శివరామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో శింగు నర్సింహారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మిక వర్గం ఎనిమిది గంటల పని, కనీస వేతనాలు, సంఘ హక్కులను కోల్పోతున్నారన్నారు. నూతన లేబర్ కోడ్ల ఆధారంగా యాజమాన్యాలు కార్మికులపై పని భారం ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు పెంచారని ఆయన తెలిపారు. సంఘ హక్కును, సమ్మె హక్కును నిరాకరించి, కనీస వేతనాలు, అదనపు పనికి అదనపు వేతనం చెల్లించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలతో పెరగని వేతనాలతో కార్మికుల జీవితాలు దుర్భరమవుతున్నాయన్నారు. కార్మిక శాఖ అధికారుల తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడంతో యాజమాన్యాలు యథేచ్ఛగా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. కార్మికుల సంఖ్యను తగ్గించి పని భారాన్ని పెంచుతున్నారని తెలిపారు.దీనితో కార్మికులు తీవ్రమైన అలసట, అసమ్మతికి గురవుతున్నారన్నారు. దాని ఫలితంగానే ఇటీవల ఢిల్లీ పరిసర పారిశ్రామిక ప్రాంతాల్లోని వేలాది మంది కార్మికులు ఆకస్మిక సమ్మెకు దిగారన్నారు. పాలకులు కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా అక్రమంగా కేసులు పెట్టి జైలు పాలు చేశారన్నారు. ప్రభుత్వ బాధ్యతారహిత చర్యలను ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇటీవల హైదరాబాద్ కెమికల్ ఫ్యాక్టరీ, విశాఖ స్టీల్ ప్లాంట్లలో సంభవించిన ప్రమాదాలు, కార్మికుల మరణాలు నాలుగు లేబర్ కోడ్ల దుష్ఫలితం, ప్రైవేటీకరణ విధానం వల్లనే జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని కేంద్రానికి తెలియజేయాలని, శతాబ్దాల కాలంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. డాక్టర్ ఆక్టాయిడ్ ఫార్ములాకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రకటించాలని శింగు నర్సింహారావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామ భద్రయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్ సంతాపం

**అంతిమ యాత్రలో భద్రయ్య పాడే మోసిన మాజీ ఎంపీ నామ**




మహబూబాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: మహబూబాబాద్ జిల్లా బలపాల గ్రామానికి చెందిన నామ భద్రయ్య (95) ఆదివారం రాత్రి వృద్ధాప్య కారణాలతో పరమపదించారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సోమవారం ఉదయం వారి స్వగృహానికి చేరుకుని భద్రయ్య పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్న నామ స్మశాన వాటిక వరకు పాడె మోసినారు. భద్రయ్య కుమారుడు రమేష్, కుమార్తె విజయ లను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన తో ఉన్న అనుబంధాన్ని



గుర్తు చేసుకుంటూ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామస్థులు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై చివరి వీడ్కోలు పలికారు.

# ప్రజావాణికి 135 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ పి.సురేష్,డీఆర్ఓ గీత,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు.నూతన విద్యా సంవత్సరం



ప్రారంభం అయినందున అన్ని వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్లు,పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు,ఆర్.సీ.ఓలు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.బాలికల పాఠశాలల్లో ఎక్కడైనా టాయిలెట్స్ అవసరం ఉన్న పక్షంలో తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అన్నారు.కాగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగనుందని,ఈ ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందే అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు అందరూ బీ.ఎల్.ఓ లను సంప్రదించి మ్యాపింగ్ ను పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా భయంతో విద్యుత్ స్థంభం ను డీకొట్టిన ట్రాక్టర్

**- ట్రాక్టర్ల ను అదుపులోకి తీసుకున్న గ్రామస్తులు**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: అక్రమం ఇసుక రవాణా ఎవరైనా పట్టుకుంటారని భయంతో అతి వేగంగా వెళ్తూ గ్రామంలో నడి బొడ్డున విద్యుత్ స్థంభం ను డీకొట్టటంతో విరిగిన స్థంభం గ్రామస్తులు డ్రైవర్లును ట్రాక్టర్ల ను అధీనంలోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ నుంచి అక్రమంగా ఇసుక ప్రతీ రోజు పెద్ద ఎత్తున తెలంగాణ లోకి వస్తుంది. వయా నేలకొండపల్లి మండలం నుంచి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజు మాదిరిగానే సోమవారం నాలుగు ఇసుక ట్రాక్టర్లు నేలకొండపల్లి కి వస్తున్నాయి. మండలం లోని మంగాపురంతండా గ్రామంలోకి రాగానే డ్రైవర్ల ఏమన్నుకున్నారో ఏమో కానీ అతివేగంగా ట్రాక్టర్లు నడిపారు. అంతే ఓ ట్రాక్టర్ గ్రామ నడిబొడ్డులో ఉన్న విద్యుత్ స్థంభం ను బలంగా డీకొట్టింది. అంతే స్థంభం విరిగి తీగలు వేలాడాయి. స్థంభం విరిగిన సమయంలో విద్యుత్ సరఫరా జరుగుతుంది. తీగలు చేతికి అందే ఎత్తులో వేలాడాయి. ప్రమాదం ను గమనించి వెంటనే విద్యుత్ సరఫరా ను నిలిపివేశారు. ప్రమాదం సమయంలో శబ్దం కు గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గ్రామంలో కూడ అంత వేగంగా ఎందుకు నడుపుతున్నారని నిలదీశారు. అయితే మద్యం మత్తులో ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. రోడ్డు పై చిన్న పిల్లలు, వృద్ధులు తిరుగు తున్నారు. వారిని కూడ ఢీకొడతారా అని ప్రశ్నించారు. అక్రమంగా ఇసుక తరలింపు మా గ్రామం నుంచి వెళ్లవద్దని గ్రామస్తులు ట్రాక్టర్లు ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమం బరితెగించి పట్టపగలే దర్జాగా అక్రమం జోరుగా సాగుతుంది. మరి అధికార యంత్రాంగం ఏ సమాధానం చెబుతుందో వేచి చూడాల్సిందే మరి.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**గ్రామ సర్పంచ్ దండెవేణ సంధ్యా బానేష్**



మంథని రూరల్, జూన్-15,నేటి శుభోదయ:మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ పిల్లలకు 2026-2027 విద్య సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలను మంగళవారం విద్యారులకు గ్రామ సర్పంచ్ దండెవేణ సంధ్య బానేష్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గుంజపడుగు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రైవేటు పాఠశాలల మోజు తగ్గించుకోవాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోని అనుభవతులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాసుల్లో బోధిస్తున్నారని గతంలో లాగా ఇరుకుగదులు కాకుండా గాలి వెలుతురు వచ్చే విధంగా క్లాస్ రూముల నిర్మించారని ఆమె గుర్తు చేశారు. పిల్లకు మధ్యాహ్న భోజనం యూనిఫామ్ ఇస్తున్నారని ఇప్పుడు ప్రవేటు స్కూల్స్ కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం మెరుగ్గా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు దాసరి లక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన రైతుల ఆందోళన

**-తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.**

**-సమస్య పరిష్కారం అయ్యేంతవరకు టెంట్ వేసుకొని కూర్చుంటాం.**



ఏన్కూర్, నేటి శుభోదయ::గిరిజన రైతులు పోడు పట్టాలపై తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మూల పోచారం, రంగాపురం ,రామనగర్ తండా, నెమలిపురి, కేసుపల్లి గ్రామాల చెందిన గిరిజన రైతులు ఏన్కూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. గత ప్రభుత్వంలో హక్కు పత్రాలపై తీసుకున్న పంట రుణమాఫీ చేయకుండా బలవంతపు వసూలు చేస్తున్నారంటూ నిరసన చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రీవెన్స్ లో గిరిజన మహిళలు బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి గిరిజన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.... పంట రుణమాఫీ చేస్తామంటూ ఇచ్చిన హామీని నెరవేర్చలేక పోయిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ని విమర్శించారు. బ్యాంకుల సమన్వయ లోపం వల్లే పంట రుణమాఫీ కాలేదని , వందలాది మంది గిరిజన రైతుల పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు,రెవెన్యూ అధికారులు ,ఎంపీ, ఎమ్మెల్యే ల కు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని



ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రైతులు సమస్య పరిష్కారం అయ్యేవరకు టెంట్ చేసుకొని కూర్చుంటామని వారికి సిపిఎం పార్టీ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు . తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే గ్రీవెన్స్ ముందు గిరిజన రైతులు బైఠాయించడశీ జరిగిందని తెలిపారు. వంటావార్పు చేసుకొని అయినా సరే ఇక్కడే ఉండి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తిరిగి వెళ్ళేది లేదని, తాహసిల్దార్ తండ్రి లాంటి పాత్రను పోషిస్తున్నారు కనుక తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన జిల్లా సంఘం అధ్యక్షులు బానోత్ బాలాజీ మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు, లెనిన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగారక్తదాన ప్రోత్సహికుడికి రాష్ట్ర గవర్నర్ అవార్డు

**-- కలెక్టర్ అభినందనలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చే ప్రదానం చేసిన వ్యక్తిగత అత్యధిక రక్తదాన ప్రోత్సహికుడు అవార్డును రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి ప్రశాంత్ అందుకున్నారు.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లోక రమణ రెడ్డి తరపున ఈ అవార్డును ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ,నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఇలా త్రిపాఠి,అవార్డు గ్రహీత ప్రశాంత్‌ను అభినందించారు.జిల్లాలో తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరాయంగా రక్తం అందుబాటులో ఉండేందుకు వివిధ సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సాయాగౌడ్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్,జిల్లా కోశాధికారి కరిపే రవీందర్,జిల్లా కార్యదర్శి గోక అరుణ్ బాబు,మోపాల్ మండల చైర్మన్ వెంకటేశ్వర్లు,పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం, నేటి శుభోదయ ::: ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. 4వ డివిజన్‌కు చెందిన సమీనాబేగంకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.22 వేల చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 4వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌చేతుల మీదుగా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## రైతులకు డ్రమ్ సీడర్ల పంపిణీ ఖర్చు, శ్రమ తగ్గి దిగుబడులు పెంచే యంత్రాలు



(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 15:ధర్పల్లి మండల కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమం, వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు డ్రమ్ సీడర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు డ్రమ్ సీడర్లను అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... డ్రమ్ సీడర్ల వినియోగంతో విత్తనాల ఖర్చు, శ్రమ మరియు సమయం భారీగా తగ్గుతుందని తెలిపారు. వీటి ద్వారా వరి సాగులో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులందరూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 2026 జూన్ 15న జరిగింది

## మాక్లూర్ ఎస్ఐ అనిల్ రెడ్డి కి శుభాకాంక్షలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :ఇటీవలే మాక్లూర్ ఎస్ఐ గా బదిలీపై వచ్చిన అనిల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్,అథ్లెటిక్స్ జాతీయ స్థాయి క్రీడాకారుడు వినోద్ రెడ్డి కలిసి శుభ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ కి క్రీడాకారులకు,అదే విధంగా విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు గంజాయి బారిన పడకుండా కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రశాంత్,వినోద్ రెడ్డి లు కోరారు.ఒక నిబద్ధత గల ఎస్ఐగా అనేక మండలాల్లో పనిచేసిన అనుభవం ఉన్న అనిల్ రెడ్డి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా తెలిపారు.

## సంభాని నగర్ స్కూల్లో కనువిందుగా పునః ప్రారంభ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సంభానినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాల పునః ప్రారంభ వేడుకలు కనువిందుగా జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులపై అక్షింతలు, పూలు చల్లుతూ స్వాగతం పలికారు. హారతిస్తూ చిన్నారులకు దీవెనలు అందజేశారు. పూల మొక్కలను విద్యార్థులకు అందించి అట్టహాసంగా స్వాగత ఉత్సవాన్ని జరిపారు. గత పది రోజులుగా పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల విశిష్టతను వివరించడంతో ఈ పాఠశాలలో అడ్మిషన్ల ప్రక్రియ సజావుగా జరుగుతున్నది. పాఠశాల పునః ప్రారంభం వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ, ఉపాధ్యాయులు సూర్య కుమారి, పర్వీన్, మీనా తదితరులు పాల్గొన్నారు.

## యోగ వాక్ ను జండా ఊపి ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ కిరణ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :యోగవాక్ 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా సోమవారం పాలిటెక్నిక్ మైదానంలో యోగా వాక్ ను అడిషనల్ కలెక్టర్ కిరణ్ జెండా ఊపి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని,ఆదివారం జరిగే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.ఆయుష్ యోగ నోడల్ అధికారి డాక్టర్ జె.గంగాధర్ మాట్లాడుతూ..ఈనెల 18వ తేదీన దయానంద యోగా కేంద్రం సుభాష్ నగర్ నందు యోగ విన్యాసాల పోటీలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు.ఈ ర్యాలీలో న్యాక్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్,ఆయుష్ డిపిఎం వందన,తెలంగాణ రాష్ట్ర రైతు కమిషనర్ సభ్యుడు గడువు గంగాధర్ మాట్లాడుతూ..యోగాతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు.ఆయుష్ సీనియర్ వైద్యులు డాక్టర్ ఫసియొద్దిన్,డాక్టర్ శ్రీవాణి,యోగ వైద్యులు డాక్టర్ తిరుపతి యోగ,అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామచందర్,సిద్ధిరాములు,ఆర్య సమాజ్ ప్రతినిధి విజయ్ ఆర్య,యోగ గురువులు బాలశేఖర్,సంగీత,బుచ్చన్న,గంగాధర్,సాయన్న,రెడ్ క్రాస్ ప్రతినిధి తోట రాజశేఖర్,ఆయుష్ ఫార్మసిస్టులు పురుషోత్తం,ఉమా ప్రసాద్ యోగశిక్షకులు సీనియర్ సిటిజన్స్ వాకర్స్ వినోద్ కుమార్,నేలం సత్యనారాయణ,బాబురావు,సురేష్,ఆయుష్ స్టాఫ్ రమేష్,బిక్షపతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రతినిధులు

**ఎరువుల సరఫరా పరిమితి పై విన్నపం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు భూమారెడ్డి,శేఖర్ ల నేతృత్వంలో సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఎరువుల సరఫరా,ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. యూరియా, డిఎపి సరఫరా పరిమితి పెంచాలని తదితర అంశాలపై ఎమ్మెల్యేకు విన్నవించారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.జిల్లాలో నకిలీ ఎరువులు,విత్తనాల బెడదను అరికట్టేందుకు కృషి చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.సంఘం నాయకులు తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరవ టౌన్ ఎస్ హెచ్ ఓ సందీప్

**నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భేటీ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :ఇటీవల నూతనంగా నిజామాబాద్ అరవ టౌన్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన కే.సందీప్ సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో పనిచేయాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్యే ఎస్ హెచ్ ఓ కి సూచించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామచందర్**



వికారాబాద్ 15జూన్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో డీఈఓ అబ్దుల్ ఘనీకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచందర్, జిల్లా కార్యదర్శి షఫీ మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగానే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కొనసాగించాలని కోరారు. 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఈ రాయితీ వర్తించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డీఈఓ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే తగు ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యాశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భీంశప్ప, మురళీమోహన్ గుప్తా, ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి చేన్ బసప్ప, హాఫీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి ఆదర్శం సాయిబాబా చౌదరి

**- ఘనంగా సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిగర్వి స్నేహశీలి నిరాడంబర వ్యక్తిత్వం కలిగిన మందలపు సాయిబాబా చౌదరి పుట్టినరోజు వేడుకలను వారి మిత్రులు ఖమ్మంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులో నివాసం ఉంటున్న సాయిబాబా చౌదరి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాలలో పాలుపంచుకుంటారు. కరోనా సమయంలో ఎందరికో అండగా నిలిచి, వారికి నిత్యావసర సరుకులు, మందులు పంపిణీ చేశారు. అలాగే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో అనేకమంది పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందజేశారు. కూకట్పల్లిలోని తన డివిజన్లో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా నిలిచి వారికి ఉచితంగా మందులు అందజేస్తుంటారు. అలాగే తన మిత్రులకు ఏ ఆపద వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి సహాయం చేస్తారు. కరోనా సమయంలో తల్లిదండ్రులు కోల్పోయిన అనేక మంది పిల్లల్ని అక్కున చేర్చుకొని వారికి ఆర్థిక సహాయం చేసి విద్యను అందించారు. కులమతాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు సాయిబాబా చౌదరి పుట్టిన రోజు సందర్భంగా వారి మిత్రులు ఖమ్మంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న నిత్య అన్నదాన సేవలో భాగంగా



సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. అలాగే అన్నం సేవ ఫౌండేషన్ లో మానసిక వికలాంగులకు సైతం అన్నదానం నిర్వహించారు.ఇవే కాకుండా అనారోగ్యంతో ఉన్నవారికి దుస్తులు, ఆర్థిక సహాయం అందించారు.

## స్కూల్ ఫీజులా.. ఉరితాడులా. మధ్యతరగతి కుటుంబాలపై పెరుగుతున్న విద్యాభారం

**విద్య సేవా కార్యక్రమం కాకుండా వ్యాపారం అవ్వడం**

**స్కూల్ ఫీజుల వల్ల తల్లి తండ్రులకు భారం**

**ప్రభుత్వాల బాధ్యత విద్యా హక్కు కల్పించడం**

**అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం**

**ప్రభుత్వం మాత్రం కఠిన చర్యలు తీసుకోలేక పోవడం**




వికారాబాద్ జూన్ 15నేటి శుభోదయ:నేటి సమాజంలో విద్య అనేది ప్రతి చిన్నారి భవిష్యత్తును నిర్మించే ప్రధాన సాధనం. కానీ అదే విద్య ఇప్పుడు మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. పిల్లలకు మంచి చదువు అందించాలని ఆశించే తల్లిదండ్రులు, పెరుగుతున్న స్కూల్ ఫీజుల భారం వల్ల తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.ఒక సాధారణ కుటుంబం నెలకు సంపాదించే ఆదాయంలో గణనీయమైన భాగం కేవలం స్కూల్ ఫీజులకే వెచ్చించాల్సి వస్తోంది. మిగిలిన ఆదాయంతో ఇంటి అద్దె, కిరాణా, విద్యుత్ బిల్లులు, వైద్య ఖర్చులు, ఇతర కుటుంబ అవసరాలను తీర్చుకోవడం చాలా కష్టసాధ్యంగా మారింది. దీంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది.పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్పులు చేయడం, పొదుపులను ఖర్చు చేయడం, కొన్ని సందర్భాల్లో ఆస్తులు అమ్ముకోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చదువు ఒక హక్కు అయినప్పటికీ, అది నేడు ఖరీదైన వ్యాపారంగా మారిపోవడం ఆందోళన కలిగించే విషయం.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి ఏడాది ఎలాంటి నియంత్రణ లేకుండా ఫీజులను పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశంపై గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా కఠినమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.విద్యను వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో చూడాల్సిన అవసరం ఉంది. ప్రతి విద్యార్థికి అందుబాటులో, నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల బాధ్యత. విద్య హక్కు.. అది భారం కాకూడదు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

**5లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన సుంకం నిహాన్య అనారోగ్య సమస్యలతో..హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు.దీంతో రూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు.ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్ రాజు,సర్పంచ్ శ్రీనివాస్ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా ఆసుపత్రికి నూతన పరికరాలు

**జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ కే శ్రీధర్**



మంథని/పెద్దపల్లి, జూన్ -15, నేటి శుభోదయ:ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ల ప్రత్యేక చొరవతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి చర్మవ్యాధుల చికిత్సకు సంబంధించిన నూతన పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరికరాల సహాయంతో చర్మంపై ఏర్పడే పులిపిరులు (వర్ట్స్ ), స్కిన్ ట్యాగ్‌లను తొలగించవచ్చును. ఏ ఇతర చిన్న చర్మ సంబంధిత సమస్యలకు సమర్ధవంతమైన చికిత్స అందించవచ్చును. పెద్దపల్లి పట్టణం తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ప్రత్యేక వైద్య సేవలను జిల్లా ఆసుపత్రిలో వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా వాక్

**- లకారం ట్యాంక్‌బండ్ వద్ద అవగాహన కార్యక్రమం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ వద్ద యోగా వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మంలోని ఆయుర్వేద, హోమియోపతి, యునాని వైద్యశాలల ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యోగా ఇన్‌చార్జి డాక్టర్ కె. పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఖమ్మం యోగా ధ్యాన సమాఖ్యకు చెందిన ఎం. లక్ష్మీనారాయణ, డాక్టర్ వై. ఉప్పేందర్, డాక్టర్ బి. సుధాకర్, డాక్టర్ కనకలక్ష్మి, జి. వీరయ్య, ఎల్. వజ్రమ్మ, పి. సూర్యకళ, పి. క్రాంతితో పాటు మూడు వైద్యశాలలకు చెందిన యోగా శిక్షకులు, వివిధ యోగా కేంద్రాల ప్రతినిధులు, ఉదయపు వాకింగ్‌కు వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## జేకే కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: క్యానం రాజ్యలక్ష్మి



నేరెడ్ మెట్, జూన్ 15:ప్రభాత వార్త కాకతీయ నగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం కాలనీలో పర్యటించిన ఆమె స్థానికుల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని, వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని, తాగునీటి సరఫరా ఒత్తిడి పెంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని ప్రజలు కోరారు. అలాగే డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, వితంతు, వృద్ధాప్య, దివ్యాంగుల పెన్షన్లు అందడం లేదని తమ సమస్యలను వివరించారు. ప్రజలు తెలిపిన ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్న రాజ్యలక్ష్మి, డబుల్ బెడ్రూమ్ దరఖాస్తులను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్తానని, పెన్షన్ల విషయమై సంబంధిత అధికారులతో చర్చించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతానని తెలిపారు.

## రైతులకు డ్రమ్ సీడర్ల పంపిణీ

## ఖర్చు, శ్రమ తగ్గి దిగుబడులు పెంచే యంత్రాలు



(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి )జూన్ 15:ధర్పల్లి మండల కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమం, వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు డ్రమ్ సీడర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు డ్రమ్ సీడర్లను అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... డ్రమ్ సీడర్ల వినియోగంతో విత్తనాల ఖర్చు, శ్రమ మరియు సమయం భారీగా తగ్గుతుందని తెలిపారు. వీటి ద్వారా వరి సాగులో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులందరూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం

**: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- జూన్ 16 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను విస్తృతంగా నిర్వహించాలి**

**- జూన్ 28న పల్స్ పోలియో బూత్ డే, 29-30 తేదీల్లో ఇంటింటి సందర్శనలను పకడ్బందీగా చేపట్టాలి**

**- జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, జూలై 20న మాప్-అప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి- ఓఆర్ఎస్, జింక్ వినియోగం, చేతులు కడుక్కోవడం, పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి- అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా కార్యక్రమాలకు దూరం కావద్దు**

**- నులి పురుగుల నివారణ, పల్స్ పోలియో, డయేరియాపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, పల్స్ పోలియో కార్యక్రమం, స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అమలుపై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జూన్ 16 నుండి జూలై 31, 2026 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డయేరియా కారణంగా సంభవించే మరణాలను నివారించడం, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటి అలవాట్లను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.క్యాంపెయిన్‌లో భాగంగా ఓఆర్ఎస్, జింక్ మాత్రల పంపిణీ, చేతులు కడుక్కోవడంపై ప్రదర్శనలు, త్రాగునీటి నాణ్యత పరీక్షలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, తల్లులకు ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తల్లిపాలను కొనసాగించడం, పరిశుభ్రమైన త్రాగునీరు వినియోగించడం, సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు జ్వరం, రక్త విరేచనాలు, నీరు తాగలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. జూన్ 28, 2026న బూత్ డే నిర్వహించి, జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో నిరోధక రెండు చుక్కల మందు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 0-5 సంవత్సరాల పిల్లలు 80,411 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు 1,148 పోలియో బూత్‌లు, 30 మొబైల్ బృందాలు, 34 ట్రాన్సిట్ పాయింట్లు, 4,375 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు.పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలతో పాటు వలస కూలీల పిల్లలు, పట్టణ మురికివాడల పిల్లలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు, సీజనల్ వలస కుటుంబాల పిల్లలు, గతంలో పోలియో మందు వేయించని కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.పోలియో కార్యక్రమం జరిగే రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బృందాలను ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలనిసూచించారు. సంక్షేమ, విద్యాశాఖలు పూర్తి సహకారం అందించాలని కోరారు.అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమం జూలై 13, 2026న, మాప్-అప్ కార్యక్రమం జూలై 20, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు.1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,89,533 మంది పిల్లలు ఉండగా, అందులో 1-5 సంవత్సరాల అంగన్‌వాడీ పిల్లలు 60,833 మంది, 6-19 సంవత్సరాల పాఠశాల విద్యార్థులు 2,28,700 మంది ఉన్నారని వివరించారు.నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు అర మాత్ర, 2 సంవత్సరాలు పైబడిన వారికి పూర్తి మాత్ర ఇవ్వాలని, 3 సంవత్సరాలు పైబడిన పిల్లలకు మాత్రను అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఈ కార్యక్రమంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని కోరారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియో కార్యక్రమం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమాలకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిప్యూటీ డెమో కేవి రాజు, సంబంధిత జిల్లా అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.30 తవ్వకాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్



రాజేంద్ర నగర్,జూన్ 15(నేటి శుభోదయ):ప్రజా సమస్యలపై పర్యవేక్షణలో భాగంగా బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ,నేక్నాంపూర్ డివిజన్ల నాయకులు అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని పలు ప్రాంతాలను సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు.రోడ్ నెం.30 తవ్వకాల వ్యవహారంలో ముగ్గురు రాజకీయ నాయకులు కీలక పాత్ర పోషించినట్లు,రూ.1.85 కోట్ల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనికి పరిపాలనా అనుమతి లభించగా,రూ.99.43 లక్షలకు టెండర్ ఖరారు చేయబడినట్లు2026 మే 21 తేదీన వెలువడిన మీడియా కథనాల ప్రకారం వార్తల్లో ప్రస్తావించ బడింది.అందుకు కీలక పాత్ర పోషించిన రాజకీయ నాయకులకు,సంబంధిత శాఖల అధికారులకు,రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లకు మధ్య జరిగిన అధికారిక లేఖా వ్యవహారం పారదర్శకత పాటిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపాలని బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.వాస్తవానికి 11-05-2026 తేదీన సెరిలింగంపల్లి జోన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జారీ చేసిన వర్క్ ఆర్డర్‌లో ఇట్టి పనిని వర్షపు నీటి కాలువగా పేర్కొన్నారు.ఆ వర్క్ ఆర్డర్ ఆధారంగా ఎటువంటి భద్రతా చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్ రోడ్ నెం.30లో ఇష్టానుసారంగా లోతైన తవ్వకాలు చేపట్టి,పటిష్టమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,వర్షపు నీటి కాలువ (స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లైన్),తాగునీటి పైపులను దెబ్బ తీయడంతో పాటు ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించారు.ఈ నేపథ్యంలో అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వర్షపు నీటి కాలువల వ్యవస్థ ఉన్నప్పుడు రోడ్ నెం.30లో మరో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ అవసరం ఏమిటి.? ఇది నిజంగా వర్షపు నీటి కాలువ పనైతే అంత లోతైన తవ్వకాలు ఎందుకు చేపట్టారు.? ఇది స్టార్మ్ వాటర్ డ్రెయిన్ అయితే,పూజా బిల్డర్స్ ప్రాంగణంలో ఉన్న యూ.జీ.డీ లైన్‌కు ఎందుకు అనుసంధానం చేస్తున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.ప్రజా ధనం వెచ్చించి ఈ మధ్యనె వేసిన రోడ్డును ప్రజాధనం దుర్వినియోగం పరుస్తు అశాస్త్రీయంగా తవ్వడంపై స్థానిక ప్రజలు ప్రశ్నించి నప్పుడు,కొందరు ఆర్.డబ్ల్యూ.ఏ ప్రతి నిధులు,నాయకులు కాంట్రాక్టర్‌కు మద్దతుగా ఎందుకు వత్తాసు పలుకుతున్నారు.? అసలు ఆర్.డబ్ల్యూ.ఏలు నివాసితుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారా లేక కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారా.? స్థానిక ప్రజలలో వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం,కొన్ని ఆర్.డబ్ల్యూ.ఏ లను స్థానిక నాయకులు ప్రభావితం చేస్తూ ఇలాంటి అనుమానాస్పద పనులకు ఎటువంటి అభ్యంతరాలు రాకుండా చూస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గతంలో మణికొండ మున్సిపాలిటీ కాలంలో టీమ్-4 బిల్డర్‌కు సంబంధించిన వ్యవహారంలో కూడా స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పేరుతో యూ.జీ.డీ నిర్మించినట్లు ఆరోపణలు వచ్చాయి.ఆ నిర్ణయం వల్ల అంజలి గార్డెన్స్ కాలనీ ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ మొత్తం వ్యవహారంలో ప్రజా ప్రయోజనాలు, పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమైనవని బీ.ఆర్.ఎస్ పార్టీ స్పష్టం చేస్తో సమగ్ర,నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీయాలని,ఏవైనా అక్రమాలు,అవకతవకలు లేదా ప్రజాధన దుర్వినియోగం జరిగినట్లు తేలితే,సంబంధిత వ్యక్తుల హోదా,స్థానం, రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తోంది.అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.30 లో గల జయశంకర్ పార్క్ పరిశీలనలో వాకింగ్ ట్రాక్ వెంబడి అనేక విద్యుత్ దీపాలు పనిచేయక పోవడంతో నడకకు వచ్చే వారికి పాములు,ఇతర విష జంతువుల నుండి ప్రమాదం ఏర్పడుతోందని,మరుగుదొడ్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో పాటు వాటి పరిసరాల్లో వివిధ రకాల సామగ్రి,వ్యర్థాలు పేరుకుపోయాయి,పార్కులో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.పార్కు వాచ్‌మన్‌కు గత నాలుగు నెలలుగా వేతనం చెల్లించలేదని సమాచారం అందిందని బీ.ఆర్.ఎస్ పార్టీనాయకులు సీతారాం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్,సుమనళిని,భాను చందర్,బొడ్డు శ్రీధర్,బిందు,శ్రీకర్ తదితరులు తెలిపారు.





# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సీజనల్ వ్యాధుల నివారణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....మలేరియా,డెంగ్యూ,చికున్ గున్యా,విష జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం జిల్లాలోని పలు ప్రాంతాలలో డెంగ్యూ వ్యాధితో ప్రజలు అనారోగ్యం బారిన పడ్డారని,ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎక్కడ కూడా నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని,మంచి నీరు కలుషితం కాకుండా పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని,నివాస ప్రాంతాల నడుమ పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం ఉండకూడదని సూచించారు. మురుగునీటి కాల్వలను క్రమం తప్పకుండా శుభ్రపర్చేలా చర్యలు తీసుకోవాలని,నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో దోమల వ్యాప్తిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి ఇంటిని ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు తప్పనిసరిగా సందర్శిస్తూ,పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని,ప్రతి నివాస ప్రాంతంలో ఫ్రైడే -- డ్రై డే పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.అస్తవ్యస్థ పరిస్థితుల కారణంగా ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే,సంబంధిత అధికారులు,సిబ్బందిని బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఓపెన్ ప్లాట్లలో వర్షపు,మురుగు జలాలు నిలువ ఉండకూడదని,చెత్తా చెదారం వేయకుండా చూడాలన్నారు.ఈ విషయాలపై జాగ్రత్తలు తీసుకోని ప్లాట్ల యజమానులకు అవసరమైతే జరిమానాలు విధించాలని మున్సిపల్,పంచాయతీ అధికారులకు సూచించారు.విష జ్వరాలు,ఇతర సీజనల్ వ్యాధుల బారిన పడిన వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలోనే అవసరమైన చికిత్సలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలని,అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు.దోమల నివారణ మందులను గ్రామ పంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని,వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా అన్ని పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు,రెసిడెన్షియల్ బడులలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని,పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు.వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న హైరిస్క్ ఏరియాలలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా చూడాలని హితవు పలికారు.అనంతరం పొగాకు నియంత్రణపై నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ....పొగాకు వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు.పొగాకు విక్రయాలకు సంబంధించి నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,ట్రైనీ కలెక్టర్ పి.సురేష్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కృషి ఉంటే మనుషులు మహాపురుషులవుతారు. అలాగే కృషి ఉంటే మనుషులు మహా నటులు నటీమణులు

నేటి శుభోదయ ::అవుతారు మన తెలుగు సినీ పరిశ్రమలో మహానటి సావిత్రి తొలి రోజుల్లో అతి చిన్న చిన్న పాత్రలు వేస్తూ తదునంతనం మహానటిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. అలా కళాభినేత్రి వాణిశ్రీ సైతం తొలి రోజుల్లో హాస్య పాత్రలు నటిస్తూ ఎందరో హాస్యనటులతో నటించారు. తదునంతనం తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నూతన స్టైల్ ను వరవడిని సృష్టించారు ఊర్వశి శారద సైతం తొలి రోజుల్లో సైడ్ క్యారెక్టర్లు సోదరీ క్యారెక్టర్లు హాస్యనటులతో కూడా నటించడం జరిగింది. అలాగే తొలి రోజుల్లో జయసుధ చిన్న పాత్రలు వేస్తూ నోములో విలన్ పాత్రను పండంటి కాపురం లో చిన్న పాత్రను వేసి సహజ నటి అని పేరు పొందారు అలనాటి ప్రముఖ తొలితరం హీరోయిన్లైనా కృష్ణకుమారి షావుకారు జానకి వంటి వారు ప్రముఖ హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి సరసన నటించి మెప్పు పొంది మహామహుల నటులతో నటించి ఘన కీర్తిని సంపాదించుకున్నారు. అలాగే సూపర్ స్టార్ కృష్ణ తొలి రోజుల్లో అక్కినేని నటించిన కుల గోత్రాలలో అతని ఫ్రెండుగా నటించిన జరిగింది. అలనాటి మేటి హాస్యనటు రేలంగి సైతం సి పుల్లయ్య గారి వద్ద సహాయకుడిగా పనిచేసి కడప దడపా చిన్న పాత్రలు చేస్తూ పెద్ద హీరోలతో సమానంగా పారితోషకం అందుకోవటమే కాకుండా భారతదేశ చరిత్రలోనే తొలి హాస్య నటుడు పద్మశ్రీ పొందిన ఘనత రేలంగి కే తొలుత దక్కింది. శోభన్ బాబు సైతం తొలినాటి దర్శకంలో చిన్నచిన్న పాత్రలు వేసి నటభూషణుడుగా మహిళా నియరాజనాలను అందుకున్న నటుడు. మెగాస్టార్ చిరంజీవి సైతం తొలినాళ్లలో కొత్తల్లుడు కొత్తపేట రౌడీ ఆడాళ్లు మీకు జోహార్లు వంటి చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు నటించి స్వయంకృషితో ఉన్నత స్థాయికి ఎదిగాడు. మోహన్ బాబు సైతం తొలినాళ్లలో చిన్న చిన్న పాత్రలు వేస్తూ తదినంతరం డైలాగ్ కింగుగా ప్రాముఖ్యతను సంతరించుకున్నారు. అలాగే ప్రముఖ నటుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ రంగనాథ్ సైతం హీరోలకు ఫ్రెండ్ గా నటించి హీరోలలో ఒక హీరోగా ఎదిగాడు. విప్లవ చిత్రాల నటుడు ఆర్ నారాయణమూర్తి సైతం తొలి దశలో దశలో చిన్న చిన్న పాత్రలు వేస్తూ అభ్యుదాయాల భావాల గల సౌమ్యవాద భావాలతో విప్లవ సినిమాలను అందించాడు. మాస్ మహారాజా రవితేజ సైతం చిన్న చిన్న పాత్రలు వేస్తూ పెద్ద హీరోగా ఎదిగాడు. ఇందులో మరికొందరికి కూడా చేర్చవచ్చు. శ్రీకాంత్, సుమన్ విజయ్ చందర్ వంటి వారు ఎందరో ఉన్నారు

## 18న జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"

**– ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం**

**– అధిక సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు మామిడి సోమయ్య పిలుపు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటువివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగాచిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని,డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**– ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**– అధికారులు సమన్వయంతో పని చేస్తే ఏ సమస్య పెద్దది కాదు**

**– జిల్లా అధికారులతో పరిపాలన అంశాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో వివిధ పరిపాలనా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ఎక్కడైనా ఉంటే క్షేత్రస్థాయి అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఒకే దరఖాస్తుదారుడు పలుమార్లు రావాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని, సమస్య పరిష్కారం కాని పక్షంలో అందుకు గల కారణాలను స్పష్టంగా వివరిస్తూ సమాధానం అందించాలని సూచించారు. ప్రతి అధికారి తన ఆధీనంలోని సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తమ పరిధిలో ఉన్న సమస్యలను తప్పని సరిగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది పని తీరుపై సంబంధిత అధికారుల బాధ్యత ఉంటుందని స్పష్టం చేశారు. ముందస్తు సమాచారం లేకుండా ఏ జిల్లా అధికారి కూడా ప్రజావాణికి గైర్హాజరు కావొద్దని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని వంద శాతం అమలు చేయాలని, పది శాతం కూడా వ్యత్యాసం ఉంటే తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అధికారుల పరిష్కారానికి అందని పెద్ద సమస్యలేవి లేవని, అందరూ సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఇప్పుడు చేసే కృషికి అదనంగా 20 శాతం కృషి చేస్తే ఫలితాలు 100 శాతం పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.





ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఏఓ కే. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రాణాల కోసం రక్తదానం చేసిన నూతి సత్యనారాయణ గౌడ్, కిలారు అనిల్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం సేవా భావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో రక్తం అందించి వారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం అత్యంత విలువైన సేవ అని వారు పేర్కొన్నారు.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం కాంగ్రెస్ పార్టీ యొక్క సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. "రక్తదానం -- మహాదానం, ఒకరి రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు" అనే సందేశంతో పలువురు యువకులు కూడా రక్తదానానికి ముందుకు వచ్చారు.పేద ప్రజల ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.



## సొంతింటి కలకు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల లబ్దిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోని, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల పనుల పై పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిర్మాణాలు వివిధ దశలలో



ఉన్నాయని, పునాదులు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలని అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజల రాకపోకల కష్టాలకు శాశ్వత పరిష్కారం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**రూ.1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన గంగన్నగూడ హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే.. బ్రిడ్జి ప్రారంభోత్సవంతో గ్రామంలో సంబరాలు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 15:రూ.1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన గంగన్నగూడ హై లెవెల్ బ్రిడ్జిని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో గ్రామ ప్రజలు రాకపోకల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. గంగన్నగూడ గ్రామం నుంచి అనేక గ్రామాలకు రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను గుర్తించి, అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ పనిని పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..

## రైతు వేదికలో ఫర్టిలైజర్ సేల్ యాప్,ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన సదస్సు,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,జూన్ 15: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ మరియు ఫార్మర్ రిజిస్ట్రీ అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో సోమవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు గౌరవ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరిగింది ఈ సదస్సులో కొత్తూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ప్రతి గ్రామం నుంచి ముగ్గురు చొప్పున వాలంటీర్లు సీడ్స్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు రైతులకు నూతన ఫర్టిలైజర్ బుకింగ్ విధానం ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియ ప్రభుత్వం అందించే సేవలు పథకాల లబ్ధి పొందడంలో ఈ నమోదుల ప్రాధాన్యత వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారుఅధికారులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంపొందించడం ఎరువుల పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించడం రైతులకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించడం కోసం ఈ నూతన విధానాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారుకార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎ.శేఖర్ రెడ్డి, సిద్ధాపూర్ సర్పంచ్ వి.బాసు నాయక్, ముక్తాగూడ సర్పంచ్ రాములు, తీగపూర్ సర్పంచ్ జయప్రద,మాజీ సర్పంచ్ ప్రభాకర్,పాటు వివిధ గ్రామాల సర్పంచులు,డిప్యూటీ సర్పంచులు, వార్డు సభ్యులు హాజరై రైతులను ప్రోత్సహించారు మండల వ్యవసాయ అధికారి గోపాల్,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎ ఈ ఓ లు సమీన,నిఖిల్ తదితరులు పాల్గొని రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు ఫర్టిలైజర్ సేల్ యాప్ వినియోగ విధానం,నమోదు ప్రక్రియ,రైతులకు కలిగే ప్రయోజనాలపై ప్రత్యక్షంగా వివరించి అవగాహన కల్పించారు.

## షాద్‌నగర్ కీర్తిని జాతీయ స్థాయిలో చాటుతున్న భవ్య తేజిని

**షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**జాతీయ స్థాయిలో రాణిస్తున్న భవ్య తేజినికి రూ.20 వేల ప్రోత్సాహకం**

**కేకే కృష్ణ ఔదార్యం నగదు బహుమతి అందజేత**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 15 :షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు జి. భవ్య తేజిని బాక్సింగ్‌లో సాధిస్తున్న విజయాలకు గుర్తింపుగా రూ.20 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకుడు కేకే కృష్ణ ఈ నగదు బహుమతిని భవ్య తేజినికి అందించారు. డాక్టర్ జిల్లెల్ల జంగయ్య, పరిమళారాణి దంపతుల కుమార్తె అయిన భవ్య తేజిని ప్రస్తుతం మహేంద్రహిల్స్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ బాక్సింగ్‌లో ప్రతిభ కనబరుస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లోని గౌలిపుర ఆలే నరేంద్ర బాక్సింగ్ స్టేడియంలో జరిగిన అండర్-14 నేషనల్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రానికి, షాద్‌నగర్‌కు గర్వకారణంగా నిలిచింది. ఇప్పటికే భవ్య తేజిని నాలుగు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించగా, రెండు సార్లు సీఎం కప్‌ను కూడా కైవసం చేసుకుంది. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు, నగదు బహుమతిని అందుకుంది. భవ్య తేజిని మరింత ఉన్నత స్థాయికి చేరుకుని తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తూ కేకే కృష్ణ రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని బాక్సింగ్ కిట్ కొనుగోలుకు అందించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్వయంగా నగదు బహుమతిని అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థలో సానిటేషన్ ను చక్కదిద్దేందుకు స్పెషల్ డ్రైవ్

**ముురుగు కాలువల్లో ముందస్తుగానే పూడికతీత పనులు**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జూన్ 15 నేటి శుభోదయ :నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పరిస్థితులను చక్కదిద్దేందుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.70 లక్షలను వెచ్చిస్తూ మురుగు కాలువల్లో ముందస్తుగానే పూడికతీత పనులు జరిపిస్తున్నామని అన్నారు.ఈ పనుల ప్రగతిపై సోమవారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్లో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ఇప్పటివరకు 36 డివిజన్లలో పూర్తయ్యిందని,మరో 24 డివిజన్లలో స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రతి రోజు రెండు నుండి మూడు డివిజన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని,నగర మేయర్,కార్పొరేటర్లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రజలు స్వచ్చందంగా భాగస్వాములవుతున్నారని,సర్కిల్ పరిధిలోని సానిటేషన్ కార్మికులు అందరూ పారిశుధ్య పనులను చేపడుతుండడం వల్ల ఆయా డివిజన్లలో సానిటేషన్ పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని తెలిపారు.డ్రైనేజీలు,రోడ్లను శుభ్రం చేయడం,చెత్తను తరలించడం,పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలను శుభ్రం చేయడం వంటి పనులు చేపడుతున్నారని అన్నారు.ఇదే స్ఫూర్తితో మిగితా డివిజన్లలో కూడా ప్రణాళికాబద్ధంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.కాగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన జరిపిస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ పనుల కోసం ప్రత్యేకంగా రూ.70 లక్షల నిధులను వెచ్చిస్తున్నామని వెల్లడించారు.భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి,పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు,ప్రధాన రహదారులు జలమయంగా మారే అవకాశం ఉన్నందున డీసిల్టింగ్ పనులు చేయిస్తున్నామని అన్నారు.అవకాశం ఉన్న చోట జేసీబీల ద్వారా,మిగితా చోట్ల పారిశుధ్య కార్మికులతో పూడికతీత పనులు చేయిస్తున్నామని తెలిపారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమవంతు సహకారం అందిస్తూ,అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నేటి శుభోదయ ::: రానున్న వర్షాకాలంలో వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ చేయాలని, అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ 2024 లో జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు సన్నద్ధతపై కార్యాచరణ చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని అన్నారు. వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు కాపలా సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు. లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో అందుబాటులో వుంటూ, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఈ సందర్భంగా మండలాలు, మునిసిపాలిటీల వారీగా గత వరదల్లో సంభవించిన నష్టాలు, వాటిని ఎదుర్కొన్న తీరు, రాబోయే వర్షాకాలంలో సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక బలం

మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

పశువులకు జబ్బ,గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేసిన

లిజూనియర్ పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జూన్ 15 :పశువుల ఆరోగ్యమే రైతుల ఆర్థిక బలమని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గొంతు,జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు జూనియర్ పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..వర్షాకాలంలో పశువులకు ప్రధానంగా వచ్చేవ్యాధులు గేదెలలో గొంతువాపు గోజాతి పశువులలో జబ్బవాపు గొంతువాపు వ్యాధి ఎక్కువగా గేదెలలో వస్తుందని,ఈ వ్యాధిని గురకవ్యాధి అని కూడా అంటారు,గొంతువాపు వ్యాధి లక్షణాలు 104 -106 జ్వరం,కళ్ళు ఎర్రబడి నీరు కారటం,గొంతు పైభాగాన మెడ కింద వాపు,శ్వాస పీల్చేటప్పుడు పశువులు ఆయాసపడతాయి అని జబ్బా వాపు వ్యాధి లక్షణాలు బలంగా ఆరోగ్యంగా ఉన్న గోజాతి పశువులలో ఎక్కువగా వస్తుందని జబ్బా,తొడ కండరాల పైన వాపు కనబడుతుందని, పశుపోషకులుముందస్తు జాగ్రత్తగా వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పశు యాజమానూలు అప్రమత్తంగా ఉండి రోగాల భారీ నుండి తమ పశువులను కాపాడుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.

## కందకట్ల సిద్దురెడ్డి సహకారంతో కళాశాల ప్రాంగణంలో నూతన బోరు





రాజేంద్ర నగర్,జూన్15(నేటి శుభోదయ):గణేష్ గుప్తా చొరవతో శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నీటి సమస్య తీర్చడానికి శంషాబాద్ సంఘ సేవకుడు,మానవతావాది,విద్యార్థుల పట్ల నిరంతర సేవకుడు కందకట్ల సిద్దురెడ్డి సహకారంతో కళాశాల ప్రాంగణంలో నూతన బోరు వేయించడం జరిగింది. తన సేవలు విద్యార్థులు ఎప్పటికి మరువలేరని కళాశాల ప్రిన్సిపాల్ కొనియాడారు. అనంతరం కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు గణేష్ గుప్తాకు,సిద్దురెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట




రాజేంద్ర నగర్,జూన్ 25(నేటి శుభోదయ):శంషాబాద్ మండల పరిధిలోని హుడా కాలనీ,ఎయిర్పోర్ట్ కాలనీలో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రైవేటు స్కూలుకు పోటీగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆట,పాట,ఆహ్లాదకరమైన వాతావరణం,పిల్లలకు భోజనం,గుడ్డు,పాలు,పిల్లలకు స్నాక్స్,యూనిఫార్మ్ ఇవ్వడం జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మూడేళ్లు పై బడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు వారం రోజులపాటు ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్ణయించిందన్నారు. వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ ఆదేశించిందని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ,తదితరులు పాల్గొన్నారు,

## 17న ఖమ్మం జిల్లాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటిఆర్ రాక

- పాలేరులో భారీ సమన్వయ కమిటీ శిక్షణ శిబిరం : బిఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్ రావు వెల్లడి



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ నెల 17వ తేదీన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. పార్టీ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన ఇంచార్జ్‌గా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో స్థానిక శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు. తక్కెళ్లపల్లి రవీందర్ రావు మీడియాతో మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయి నుండి అత్యంత పటిష్టంగా నిర్మించే ప్రక్రియలో భాగంగా ఈ పర్యటన ఖరారైందని తెలిపారు. 17వ తేదీ ఉదయం 11:00 గంటలకు పాలేరు నియోజకవర్గ పరిధిలోని 'శ్రీహర్ష కన్వెన్షన్' (ఎంట్రన్స్ క్రాస్ రోడ్) నందు నిర్వహించబోయే నియోజకవర్గ ముఖ్య ప్రతినిధుల సమన్వయ కమిటీ సమావేశానికి కేటిఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం అత్యంత పద్ధతిగా జరగబోతుందని, ఉమ్మడి జిల్లాలోని 10 నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, రాష్ట్ర పార్టీ నియమించిన ప్రత్యేక ఇంచార్జ్‌లు, జిల్లా ముఖ్య నాయకులందరూ దీనికి హాజరవుతారని స్పష్టం చేశారు. ముఖ్య గమనిక (కార్యకర్తలకు విజ్ఞప్తి): ఈ సమావేశం సాధారణ భారీ బహిరంగ సభ కాదు. ఇది కేవలం ఎంపిక చేసిన బూత్ స్థాయి ప్రతినిధులు (291 మంది బిఎల్ఏలు), డిజిటల్ మెంబర్‌షిప్ ఇంచార్జ్‌లు (బూత్‌కు ఇద్దరి చొప్పున), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులతో (మొత్తం 1000 మంది లోపు) కూడిన ప్రత్యేక "శిక్షణ శిబిరం". కావున ఉమ్మడి జిల్లాలోని ఇతర నియోజకవర్గాల కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇబ్బంది కలిగించవద్దని కోరారు. 100 శాతం డిజిటలైజ్డ్ సభ్యత్వ నమోదు - సరికొత్త యాప్ ల్యాంచ్‌గతంలో ఇళ్లలోనే కూర్చుని సభ్యత్వాలు చేశారనే అపవాదులకు తావులేకుండా, ఈసారి అత్యంత పారదర్శకంగా "రాశి కంటే వాసి ముఖ్యం" అనే నినాదంతో 100 శాతం డిజిటలైజ్డ్ సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టబోతున్నట్లు రవీందర్ రావు ప్రకటించారు. రాబోయే రెండు మూడు రోజుల్లోనే పార్టీ అధినేత కేసిఆర్ చేతుల మీదుగా ప్రత్యేక మొబైల్ యాప్ లాంచ్ కానుంది. ప్రతి బూత్ నుండి ఎంపిక చేసిన ఇద్దరు డిజిటల్ సభ్యత్వ ఇంచార్జ్‌లు ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి, కార్యకర్తల లైవ్ ఫోటో, లొకేషన్ స్నాప్‌ను యాప్‌లో నమోదు చేస్తారు. సభ్యత్వ రుసుమును కూడా ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించి, తక్షణమే ఐడీ కార్డ్ మోడల్‌లో డిజిటల్ రశీదును అందజేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి మండలానికి ఐదుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీలను నియమించడం జరిగింది. ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (సర్) పై బిఆర్ఎస్ అప్రమత్తత - కుట్రలను అడ్డుకుంటాం కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిపాదించిన ఓటర్ జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ పై బిఆర్ఎస్ శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ ప్రక్రియ జూన్ 25 నుండి జూలై 25 వరకు నెల రోజుల పాటు సాగనుండగా, జూలై 31 లోపు ఫామ్-8 ద్వారా కొత్త ఓట్ల నమోదు లేదా సవరణలు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ, "మాకు ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియ పట్ల ఎలాంటి వ్యతిరేకత లేదు కానీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని అనుమానాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనుల సీజన్ వల్ల ప్రజలు ఇళ్ల వద్ద ఉండని సమయంలో, బిఎల్ఓ (బిఎల్ఓ) లు మూడు సార్లు వచ్చి ఇళ్లకు తాళాలు ఉంటే ఓట్లను తొలగించే ప్రమాదం ఉంది. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించి, వారి పిల్లల ఓట్లను తొలగించే రాజకీయ కుట్ర కోణం ఏమైనా ఉంటే బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా అడ్డుకుంటుంది. అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించబడకూడదు, అదే సమయంలో అక్రమ లేదా డబుల్ ఓట్లు ఉండకూడదన్నదే మా విధానం. 2002 తర్వాత జరుగుతున్న ఈ అతిపెద్ద ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలను, పార్టీ శ్రేణులను చైతన్యపరచడానికి పాలేరు వేదికగా కేటిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు" అని పేర్కొన్నారు. ఈ ప్రజాస్వామ్య క్రతువులో ఓటరు జాబితా సవరణపై జూన్ 25 లోపు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అక్రమ ఓట్ల తొలగింపులను నిలువరించేలా మీడియా మిత్రులు కూడా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని ఈ సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు. బూత్ కమిటీలు, గ్రామ, మండల, జిల్లా అనుబంధ కమిటీలన్నింటినీ హైదరాబాద్ నుంచి వచ్చే ప్రత్యేక బృందాల పర్యవేక్షణలో అత్యంత పకడ్బందీగా పూర్తి చేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. విలేకరుల సమావేశం అనంతరం ఇంచార్జి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్ర రావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, తదితర ముఖ్య నాయకులతో కలిసి మీటింగ్ వేదికను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, నాయకులు బిచ్చాల తిరుమలరావు, మొర్రిమేకల నాగేశ్వర రావు, కోటి సైదిరెడ్డి, బంక మల్లయ్య, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, పేరం వెంకటేశ్వర్లు, నెమలికొండ వంశీ, పటేటి సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వరుస వాహన దొంగతనాలకు పాల్పడుతున్న 'కట్టప్ప' అరెస్ట్.. 10 బైకులు స్వాధీనం!



రాజేంద్రనగర్,జూన్ 15(నేటి శుభోదయ):హైదరాబాద్ నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మోస్ట్ వాంటెడ్ వాహన దొంగ 'కట్టప్ప'ను రాజేంద్రనగర్ పోలీసులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం..కట్టప్ప అలియాస్ గోవిందప్ప కుడిగే అనే నిందితుడు నగరంలోని పలు ప్రాంతాల్లో వరుసగా ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ పోలీసులకు సవాల్‌గా మారాడు. బండ్లగూడ జాగిర్ పరిధిలోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో పార్క్ చేసి ఉన్న ఒక హోండా యాక్టివా వాహనాన్ని నిందితుడు దొంగతనం చేశాడు. ఈ పై కేసు నమోదు చేసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ఆదివారం ఆరాం ఘర్ చౌరస్తా వద్ద రాజేంద్రనగర్ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,నిందితుడు కట్టప్ప పోలీసులకు చిక్కాడు. 10 వాహనాలు స్వాధీనం. నిందితుడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అతని వద్ద నుండి విభిన్న ప్రాంతాల్లో దొంగిలించిన 10 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. దాదాపు హైదరాబాద్ లో అన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు తెలిపిన డిసిపి రాజేంద్రనగర్ శ్రీనివాస్ తెలిపారు.





## ప్రపంచ రక్తదాతల దినోత్సవని పురస్కరించుకొని సుప్రజా హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం

:ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్.




నాగోల్,జూన్15(నేటి శుభోదయ):ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగోల్ ఎక్స్ రోడ్‌లోని సుప్రజా హాస్పిటల్ (యూనిట్ ఆఫ్ దంతూరి హాస్పిటల్స్) ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరానికి విశేష స్పందన లభించగా,సుమారు 90 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. రక్తదాతలను ప్రశంసాపత్రాలతో సత్కరించి వారి సేవాభావాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ..రక్తదానం అత్యంత గొప్ప మానవతా సేవలలో ఒకటని పేర్కొన్నారు. ఒక యూనిట్ రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి ప్రాణాధారంగా నిలుస్తుందని,ప్రమాదాలు,అత్యవసర శస్త్రచికిత్సలు,ప్రసూతి సేవలు,ఇతర వైద్య అవసరాల సమయంలో రక్తం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఆరోగ్యవంతులైన ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి విలువైన సేవ అందించవచ్చని ఆయన సూచించారు. రక్తదాతలు సమాజానికి ఆదర్శప్రాయులని,వారి నిస్వార్థ సేవ అనేక మంది జీవితాల్లో ఆశను నింపుతుందని అన్నారు. అదేవిధంగా,సుప్రజా హాస్పిటల్ నాణ్యమైన వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రక్తదాతల సహకారం వల్ల ఈ శిబిరం విజయవంతమైందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం సతీష్, జీఎం అజయ్ కుమార్ గౌడ్, డాక్టర్ చిట్టిపాక శ్రీనివాస్, ఏజీఎం మాధవ రెడ్డి,చారి, సైదులు,ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది, పలువురు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు.





# మలబార్ గోల్డ్ డైమండ్స్

**ఆర్టిస్ట్రీబ్రాండెడ్ జ్యువెలరీ షో ప్రారంభం**



నేటి శుభోదయ జూన్ 14 శేరి లింగంపల్లి ప్రతినిధి:కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆర్టిస్ట్రీ షోలో బ్రాండెడ్ జ్యువలరీ ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం వజ్రాభరణాలుజాతిరత్నాభరణాలను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి. నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ,ఈ షో యొక్క సందేశం ఆర్ట్ ఇన్ ఎవరీ జ్యువలరీ ని బలపరుస్తాయి. ఈ ఆర్టిస్ట్రీ షోని ఈకార్యక్రమం లో పాల్గొన్నవినియోగదారులు శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ డైమండ్స్



ప్రతినిధుల సమక్షంలో ఆర్టిస్ట్రీ షోలోప్రారంభించారు. ఈషోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం.మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు, వివాహం పార్టీ సంబరాల కోసం, ఎరా.అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి. ప్రెష్యా జాతిరత్నాభరణాల సముదాయం ఎత్నిక్స్.హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు. జోల్.అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయి. డివైన్.భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్డైమండ్స్ కొండాపూర్లో 12 జూన్ నుండి 22 జూన్, 2026 వరకు నిర్వహించబడుతుంది.ఈఆర్టిస్ట్రీ షోశుభాకాంక్షలు సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు. అన్ని బంగారు, అన్కట్ రత్నాభరణాల తరుగు చార్జీలపై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 పర్సెంట్ వరకు తగ్గింపు పొందండి మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా.తమ వినియోగదారులకు 12న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర రాళ్ల బరువు.నికర బరువు. ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి.ఆభరణాలకు జీవితకాలఉచిత నిర్వహణ. పాత బంగారు ఆభరణాలను తిరిగివిక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి అందిస్తుంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి.విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ ం డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్. నేడు 445కి పైగా షోరూములు 14 హోల్సేల్ యూనిట్లు. కార్యాలయాలు డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం ఆస్ట్రేలియా కెనడా యూకే యూఎస్ఏ.మిడిల్ ఈస్ట్ ఫార్ ఈస్ట్ వంటి 14 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# పారదర్శకంగా హైడ్రా "మెట్" టెండర్లు..

**అవకతవకలకు ఆస్కారం లేదన్న హైడ్రా**

**టెండర్లు దక్కని కాంట్రాక్టర్ల ఆరోపణలను ఖండించిన హైడ్రాలి**

(నేటి శుభోదయ-హైదరాబాద్ ):మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్ల ఎంపిక పారదర్శకంగా జరిగిందని హైడ్రా సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగినట్టు అవకాశం లభించని కాంట్రాక్టర్లు చేసిన ఆరోపణలను హైడ్రా ఖండించింది. మొత్తం రూ.65 కోట్ల విలువైన 62 టెండర్లను వర్షాకాల అత్యవసర పనుల కోసం హైడ్రా ఆహ్వానించింది. వీటిలో 44 టెండర్లను తెరవగా.. ఇందులో 4 అర్హత సాధించలేదని తెలిపింది. మిగిలిన 40 టెండర్లలో 18 మంది అర్హత సాధించారని పేర్కొంది. వర్షాకాలం ఆరంభమవ్వడం.. అత్యవసర పనుల దృష్ట్యా అర్హత సాధించని 4 చోట్ల టెండరు ప్రకటన మళ్లీ పేపర్లలో ఇవ్వడమైంది. మరో 22 టెండర్ల దరఖాస్తులను పరిశీలించి ఖరారు చేయాల్సి ఉందని.. ఇందులో మరింతమందికి అవకాశం లభించనుందని తెలిపింది. ఇలాంటి తరుణంలో కేవలం 5 సంస్థలకే టెండర్లు కట్టపెట్టారని ఆరోపించడంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేసింది.

అనుభవం.. సామర్థ్యానికి పెద్దపీట

గతంలో పని చేసిన అనుభవం, సన్నద్ధత, వాహనాలు, సిబ్బందిని సమకూర్చడంలో వారికున్న సామర్థ్యం మేరకు ఎంపిక చేసినట్టు హైడ్రా పేర్కొంది. టెండరు ఎంపిక ప్రక్రియలో సైబరాబాద్, మల్కాజిగిరి, జీహెచ్ ఎంసీ కమిషనరేట్ల నుంచి ముగ్గురు సూపరింటెండెంట్ ఇంజినీర్లు, ఆరుగురు ఏఈలు పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం ఉదయం నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలో ఉండడం వల్ల టెండరు దక్కని వాళ్లు కలవడానికి అవకాశం లేకుండా పోయింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ హైడ్రా కమిషనర్ కార్యాలయానికి వచ్చినా ఎవరూ కలవలేదని తెలిపింది. వర్షాకాల అత్యవసర పనులను పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సమర్థవంతంగా అమలు చేయడానికి హైడ్రా కట్టుబడి ఉందని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డు బృందావన్ కాలనీలో సమస్యల పరిష్కారం కోసం పర్యటించిన శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్ర నగర్,జూన్ 15(నేటి శుభోదయ):డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడా హౌసింగ్ బోర్డు బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలోని సమస్యలపై నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బస్తీ లోని నాయకులతో కలిసి పర్యటిస్తూ భూగర్భం డ్రైనేజీ వ్యవస్థ పైప్ లైన్లు నూతన సిసి రోడ్,ప్యాచ్ వర్క్ ఎలక్ట్రిక్ కేబుల్ నూతన పోల్స్ లైట్ ఫిట్టింగ్స్ లైన్ సమస్యలపై బస్తి వాసుల సమస్యలు తెలుసుకుంటూ సుదీర్ఘంగా పర్యటించడం జరిగింది.సంబంధించిన అధికారితో మాట్లాడడం జరిగింది.డ్రైనేజ్ వ్యవస్థ పనులు వీలైనంత తొందరగా నూతన సిసి రోడ్ పనులు ప్రారంభం అవుతావని అదేవిధంగా మాన్యువల్ కవర్స్ డామేజ్ పైప్ లైన్స్ పనులు పై దృష్టి సాదించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని



తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికె జనార్ధన్ కాలనీ ప్రెసిడెంట్ అడికె శివ,మన్మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,అరుణ్ రాజ్,రాధాకృష్ణ,కనికర్ల కృష్ణ,పవన్ లద్ధ,మధుకర్ ఆనంద్ యాదవ్,వినోద్ శర్మ,లల్లి సింగ్,ముత్తుకూరు అశోక్,రాజేష్ జా,రాహుల్ సింగ్,ఠాగూర్,నారాయణరావు,సత్యం,నిర్మల్ కిరణ్,శివ చరణ్,కృష్ణ నాయక్,లాలూ నాయక్,మూర్తి,భీమ్రావు,విట్టల్ చారి,నరేందర్,పార్వతమ్మ కవిత రేణుక లక్ష్మి నిషా రుక్మిణి,సుమలత అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు..

**స్లాబులు తొలగించి వరదకు దారి చూపుతున్నహైడ్రా వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్**



(నేటి శుభోదయ-హైదరాబాద్ )కాలువలపైన వేసిన స్లాబులే వరదకు కారణంగా నగరంలో పరిణమించింది. కనీసం డీ సిల్టింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేయడంతో సమస్యల తీవ్రత పెరుగుతోంది. కొండాపూర్లోని జూబ్లీగార్డెన్, శంషాబాద్, అత్తాపూర్, రామ్దేవ్బాబానగర్ ప్రాంతాల్లో వరద ముప్పునకు నాలాల్లో పేరుకుపోయిన పూడికే ప్రధాన కారణంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయి పర్యటనలో తెలింది. ప్రతి 3 మీటర్లకు వరద కాలువలను ఓపెన్ చేసే వ్యవస్థ ఉంటే.. డీసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో జరిగేవని స్థానిక అధికారులు చెప్పారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ డి. జోయెల్ డేవిస్తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు. వందల మీటర్ల కొద్దీ స్లాబ్లు తెరవడానికి కూడా వీలు లేకుండా మూసేయడంతో



లోతట్టు ప్రాంతాలలో పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయి వరద ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయనేది క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు నిర్ధారించారు. బొటానికల్ గార్డెన్స్, శ్రీ రాంనగర్, కొండాపూర్ పోలీసు బెటాలియన్ నుంచి భారీగా వచ్చిన వరద మీనాక్షి టవర్స్కు చేరువలో ఉన్న మొండి కుంటకు చేరాలి. మొండికుంట నిండిన తర్వాత ఔటెలెట్ ద్వార ముల్లకత్వా చెరువులోకి వెళ్లాల్సిన వరద కాలువలు పూర్తిగా పూడుకుపోవడంతో జూబ్లీ గార్డెన్స్ ను వరద ముంచెత్తిందని చెప్పారు.

## స్లాబులు తొలగించి పూడికతీత..

శనివారం నుంచే జూబ్లీగార్డెన్స్ ప్రాంతంలో నాలాలపై స్లాబులు తొలగించి పూడికను పెద్దయెత్తున హైడ్రా తొలగిస్తోంది. పక్కనే మీనాక్షి అపార్టుమెంట్స్ ఆవరణ నుంచి 2.15 మీటర్ల వైసాల్యంలో వెళ్లాల్సిన వరద కాలువ మీటరున్నరకు కుంచించుకుపోవడమే కాకుండా.. పైపులైను వేయడంతో వరద పోటెత్తుతోందని అధికారులు గుర్తించారు. అలాగే వరద కాలువను నేరుగా మొండికుంట చెరువులోకి వదిలేయకుండా.. మురుగు నీరును డైవర్ట్ చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన కాలువల అనుసంధానంలో ఉన్న లోపాలు కూడా వరద పోటెత్తడానికి కారణమైంది. ఈ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాలాలపై అవసరమైన మేరకు స్లాబులు తొలగించి పూర్తిగా డీసిల్టింగ్ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. డీ సిల్టింగ్ పనులు అయిన తర్వాత ఓపె న్ నాలాలను గ్రిల్స్తో మూసేయాలని సూచించారు. ప్రతి 3 మీటర్లకూ తెరచే విధంగా ఈ ఏర్పాట్లుండాలన్నారు.

## శంషాబాద్, అత్తాపూర్లోనూ అదే పరిస్థితి..

కొండాపూర్ జూబ్లీగార్డన్స్లోని పరిస్థితే శంషాబాద్, రాందేవ్బాబానగర్,అత్తాపూర్ ప్రాంతాల్లో రహదారులు జలమయం అవ్వడానికి ప్రధాన కారణమని అధికారులు నిర్ధారించారు. రాందేవ్బాబానగర్ వద్ద ఊరకుంటకు వెళ్లాల్సిన వరద నీరు ఇన్లెట్లు సరిగా లేకపోవడంతో శంషాభాద్ విమానాశ్రయం రోడ్డులో నీరు నిలిచిపోవడానికి గల కారణమని స్థానిక అధికారులు చెప్పారు. పీవీనరసింహారావు ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నంబరు 265 వద్ద కూడా మీరాలం చెరువులోకి వెళ్లాల్సిన ఇన్లెట్లు పూడుకుపోవడంతో సమస్య తలెత్తుతోందని పేర్కొన్నారు. ఇక పిల్లర్



నంబరు 191 వద్ద మూసీలోకి వెళ్లాల్సిన వరద కాలువలు కూడా సరిగాలేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఈ మూడు ప్రాంతాల్లో వరద నిలవడానికి వీలు లేదని.. నాలాలు పూడుకు పోతే వెంటనే స్లాబులు తొలగించి.. పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హైడ్రా అసెట్ విభాగం ఇన్స్పెక్టర్లతో పాటు.. ఆ ప్రాంతాలను పర్యవేక్షిస్తున్న ఎస్వోలను ఆదేశించారు. వారం రోజుల్లో మళ్లీ ఈ ప్రాంతాలను పరిశీలిస్తానని.. అప్పటికి శాశ్వత పరిష్కారం చూపిపంచాలని సూచించారు. ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీసు విభాగాలు సంయుక్తంగా పని చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం



హైదరాబాద్,జూన్ 15(నేటి శుభోదయ):తెలంగాణ రాష్ట్రంలోని కేబుల్ టీవీ రంగానికి చెందిన జర్నలిస్టులు,నిర్వాహకులు, ఎంఎస్వోలు,సీఈఓలు ప్రతినిధుల సమక్షంలో కేబుల్ టీవీ రంగ



సమస్యలు,అక్రిడిటేషన్ హక్కుల సాధనపై కీలకంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విజయవంతంగా జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథితులుగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి,జే ఏ సి ముఖ్య సలహాదారుడు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,టి జే ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర రావు,ఏ డబ్ల్యు జేఏ జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వర రావు,ఏం ఎస్ వో కోలా కిషోర్ గౌడ్ హాజరయ్యారు.సమావేశంలో కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన



పలు ముఖ్య అంశాలపై విస్తృత చర్చ జరిగింది.ముఖ్యంగా కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు,డిజిటల్ సాంకేతిక పరిణామాల నేపథ్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,అలాగే రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో కేబుల్ టీవీ రంగానికి ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరంపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ..కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.అక్రిడిటేషన్ అనేది ప్రతి జర్నలిస్టుకు మౌలిక హక్కు అని,కేబుల్ టీవీ రంగాన్ని కూడా ప్రధాన మీడియాగా గుర్తించి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు,జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగితే మాత్రమే హక్కులను సాధించగలమని పిలుపునిచ్చారు.కేబుల్ టీవీ రంగానికి బలమైన వేదికగా ఈ సమావేశం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ సంస్థలు,జర్నలిస్టులు కలిసి సంఘటితంగా పనిచేస్తూ తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు.జే ఏసీ కన్వీనర్లు బి.నరసింహ చారి,భరత్ కుమార్,డా మహ్మద్ యాసిఫ్ పాషా,పొదిళ్ళ వెంకట్, మహేష్ కుమార్ ఉపాధ్యాయ,రాచర్ల గోపి, డా బాను ప్రసాద్,పీట్ల ప్రతాప్,జితేందర్,శ్రీనివాస్,వేణుగోపాల్,కలీమ్,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు జాడుకట్టలు ఇవ్వని అధికారులు

**మున్సిపల్ సంఘం నాయకులు జైపాల్ రెడ్డి**





రాజేంద్రనగర్,జూన్ 15(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్ పూర్ లో మున్సిపల్ కార్యాలయం ముందు రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈధర్నాకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జైపాల్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు 5 నెలల నుండి పనిముట్లు ఇవ్వకుండా అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కార్మికులు వారు సొంతంగా డబ్బులు పెట్టుకుని జాడుకట్టలు కొనుకొచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులు చూసు చూడనట్లు వివరిస్తున్నారు.ఐదు నెలలకు కార్మికులకు రెండు చీపురు కట్టలు ఇవ్వడం జరిగింది.అవి కూడా చీపురు కట్టలు ఇచ్చినటువంటివి ముక్కిపోయి ఉన్నటువంటి జాడుకట్టలు ఇవ్వడం జరిగింది.ఇప్పుడు వస్తున్న వర్షాకాలం రోడ్డు పక్కల ఉన్నటువంటి చెట్లను,మోరి లో ఉన్నటువంటి మట్టిని తీయాలంటే పారలు ఇతర పనిముట్లు ఇవ్వకుండా కార్మికులను విధులు నిర్వహించాలని చెప్పడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.ధర్నా అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డికు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కమిషనర్ మాట్లాడుతూ..కార్మికులకు వారం రోజులలో పనిముట్లు చీపురు కట్టలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారులు ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోకుంటే వారం రోజుల తర్వాత కార్మికులు అందరు విధులు బహిష్కరించి కార్యాలయం ముందే ధర్నా నిర్వహిస్తామని కమిషనర్ కు విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నర్సింగ్ రావు, అండాలు, నిర్మల, భారతమ్మ, యాదమ్మ, శాంతమ్మ, వెంకటమ్మ, చెన్నమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్దేవ్ పల్లిలో నూతనంగా స్థాపించిన శిశు మందిర్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం



రాజేంద్రనగర్,జూన్ 15(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని మైలార్దేవ్ పల్లి విలేజ్ లో నూతనంగా స్థాపించిన శిశు మందిర్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,శిశు మందిరం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి శ్రీనివాస పాల్గొని ప్రారంభించడం జరిగింది.సందర్భంగా మాట్లాడుతూ..శ్రీ సరస్వతి శిశు మందిర్ అనేది విలువ ఆధారిత విద్యను,బలమైన ప్రాంతీయ భాషా ప్రావీణ్యాన్ని మేళవించడంలో పేరుగాంచిన పాఠశాలల సముదాయం తెలుగు రాష్ట్రాలలో శ్రీ సరస్వతి విద్యాపీఠం మార్గదర్శకత్వంలో పనిచేస్తూ ,నైతిక విలువలు, సంస్కృతి,రాష్ట్ర లేదా జాతీయ సిలబస్లను మేళవించిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు తల్లిదండ్రులు నైతిక విలువలు నేర్పించే



శిశు మందిరాల పాఠశాలకు పిల్లల్ని వెళ్లే విధంగా పేరుపించాలని తగిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ నవారు మురళీధర్ రెడ్డి,ఇంచార్జి భూషణం,స్కూల్ కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భార్గవ్,దేవాలయ కమిటీ ప్రెసిడెంట్ అకెమ్ కృష్ణ యాదవ్,స్కూల్ హెడ్ మాస్టర్ సరస్వతి,నాగరాజు,సుభాష్స్థానిక సీనియర్ లీడర్లు డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్,రావుల భాస్కర్,సంతు గౌడ్,అడికే జనార్ధన్,పవన్ యాదవ్,కిరణ్,చిన్న,జంగయ్య,దాసు మన్మోహన్ రెడ్డి,బల్ల.శీను,రాజు,కిరణ్,శంకర్ రెడ్డి,శిశు మందిర్ ఉపాధ్యాయుల బృందం,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క..

**పిల్లలకు యూనిఫామ్ లు అందజేత..**

**అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.**




నేటి శుభోదయ-హైదరాబాద్ ):రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ఎంజీ నగర్--2 అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, మురాద్నగర్, మాసాబ్ట్యాంక్, చాచా నెహ్రూ పార్క్ సమీపంలో నిర్వహించిన "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించి నూతన విద్యా సంవత్సరానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా మంత్రి చిన్నారులకు స్థానిక శాసనసభ్యులు మాజిద్ హుస్సేన్ , ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తో కలసి రెండు జతల యూనిఫారాలు అందచేసి , పలకపై అక్షరాభ్యాసం చేయించారు.తదుపరి విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రాథమిక బాల్య విద్యా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా ప్రోత్సహించారు.చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అలాగే పోషకాహారం కీలక పాత్ర పోషిస్తాయని, అర్హులైన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలకు పిలుపునిచ్చారు.తదనంతరం మంత్రి "అమ్మ మాట అంగన్వాడీ బాట" నినాదాలతో అవగాహన ర్యాలీలో పాల్గొని, సమీప అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలను నమోదు చేయాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ వ్యవస్థ ద్వారా



అందిస్తున్న ప్రాథమిక బాల్య సంరక్షణ, విద్య, పోషకాహారం అలాగే ఆరోగ్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమెతో కలిసి నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, తహసీల్దార్ జ్యోతి, సీడీపీఓలు రేణుక, స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు...